నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఆదివారం అనుబంధం

22.06.2025



# ఆదివాసుల జానపదుల
# కళాఖండాలు

సూర్య
www.suryaa.com
22.6.2025
ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

**క్రిప్టో కరెన్సీ ద్వారా డబ్బు సంపాదించడంవూన దాని కచ్చితంగా పన్ను వ్యవహారంపై ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపవచ్చు అంటూ సామాజిక మాధ్యమాలలో ప్రచారంసాగుతోంది. అవసరమైతే మీ ఇళ్లల్లో సోదాలు కూడా చేయవచ్చు అంటూ వస్తున్న వార్తలు భయకంపితులు చేస్తున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేయండి.**

**బి. విక్రమార్క, హైదరాబాద్**

మీరు వింటున్నది కొంత వాస్తవమే విక్రమ్ గారూ.... మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌లో క్రిప్టో లావాదేవీల వివరాలు చూపించకపోయినట్టయితే ఇబ్బందులు తప్పవన్నది ఆదాయపు పన్ను శాఖ హెచ్చరికగా పరిగణించాలి. ఎందుకంటే ఇప్పటికే 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి చాలా మందికి . పన్ను ఎందుకు కట్టలేదని ప్రశ్నిస్తూ నోటీసులు ఈ-మెయిల్స్ ద్వార పంపింది. మీరు విదేశీ ఎక్స్ఛేంజీలను ఉపయోగిస్తే షెడ్యూల్ ఎఫ్ఏ నింప డం మర్చిపోవద్దు. ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు చాలా సీరియస్‌గా ఉంది. ఎందుకంటే వాళ్ల దగ్గర క్రిప్టో లావాదేవీలకు సంబంధించిన సమాచారం చేరి ఉంది. మీ ఐటీఆర్‌లో వీడీఏ షెడ్యూల్‌తో పాటు షెడ్యూల్ ఎఫ్ఏ కూడా నింపాలి. షెడ్యూల్ ఎఫ్ఏ అంటే విదేశీ ఆస్తుల వివరాలు. ఈ రూల్స్‌ను పాటించకపోతే పన్ను అధికారుల నుండి ఇబ్బందులు వస్తాయి. క్రిప్టో ఎక్స్ఛేంజీల నుంచి.. టీడీఎస్‌రిటర్న్‌ల నుంచి ఆదాయపు పన్ను శాఖ డేటాను సేకరిం చింది.ఆ డేటాను పూర్తిగా విశ్లేషించింది. పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్‌లలో చూపించిన వివరా ల కు, వాస్తవ లావాదేవీల డేటాకు చాలా తేడాలు ఉన్నాయని గుర్తించింది. చాలామంది పన్ను కట్టాల్సిన అవసరం లేదని అనుకున్నారు. లేదా ఎలా కట్టాలో తెలియక తప్పు చేశారు. అందుకే పన్ను శాఖ 'నుడ్జ్' ప్రచారం కింద నోటీసులు పంపుతోంది. ఇది చర్య తీసుకునే ముందు ఒక అవకాశం మాత్రమే. మీ తప్పు తెలుసుకొని సరిదిద్దుకోవడానికి ఇది ఒక అవకాశం. "పన్ను శాఖ వద్ద అవసరమైన మొత్తం సమాచారం ఉన్నప్పటికీ, మీకు నిజం చెప్పడానికి మరో అవకాశం ఇస్తున్నట్లుగా ఇది పనిచేస్తుంది." అని గమనించాలి.

అయితే నోటీసు వస్తే భయపడాల్సిన అవసరం లేదు. కానీ వెంటనే స్పందించాలి. వర్చువల్ డిజిటల్ అసెట్ ) ద్వారా డబ్బు సంపాదిస్తే, 30% పన్ను కట్టాలి. మీరు కొన్న ఖర్చును మాత్రమే మినహాయించవచ్చు. కానీ ఈ లావాదేవీల నుండి వచ్చే నష్టాలను మాత్రం సర్దుబాటు చేయలేరన్నది గమనించాలి. అందుకే ఎప్పటికప్పుడు మీ రిటర్న్‌లను చెక్ చేసుకొంటూ లావాదేవీల వివరాలను సేకరించాలి. ఏదైనా తప్పు ఉంటే, సెక్షన్ 139(8ఏ) కింద అప్‌డేటెడ్ రిటర్న్ ఫైల్ చేయాలి. అదనపు పన్నును వడ్డీతో పాటు కట్టాలి. టీడీఎస్ సర్టిఫికేట్‌లు, ఎక్స్ఛేంజ్ స్టేట్‌మెంట్‌లు జాగ్రత్తగా ఉంచుకోవాలి. అ క్రమంలోనే మీరు విదేశీ ప్లాట్‌ఫామ్‌ల నుంచి క్రిప్టో పొందితే, దానిని షెడ్యూల్ ఎఫ్‌ఏలో కచ్చితంగా చూపించాలి. లేకపోతే బ్లాక్ మనీ చట్టం కింద జరిమానా పడుతుంది. మీరు వాలెట్ గురించి చెప్పకపోయినా, అది పన్ను విధించదగిన హోల్డింగ్‌గా పరిగణిస్తారు.

క్రిప్టో ఆదాయా న్ని దాస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. కాబట్టి జాగ్రత్తగా ఉండండి.

ఈ కొత్త రూల్స్ గురించి ఏమైనా డౌట్స్ ఉంటే, వెంటనే తెలుసుకోండి. లేదంటే మీరు ఇబ్బందుల్లో పడవచ్చు. పన్ను కట్టడం తప్పనిసరి. మీ ఆదాయాన్ని నిజాయితీగా చూపించండి. ప్రభుత్వానికి సహకరించండి. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. మీరు కూడా ప్రశాంతంగా ఉండగలరు.

**భార్య పాస్‌పోర్ట్ దరఖాస్తు చేసుకోవడానికి భర్త సంతకం లేదా అనుమతి అవసరం లేదని మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. ఇది మహిళా సాధికారత దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగుగా దీన్ని అంతా పరిగణిస్తున్నారు. జస్టిస్ ఎన్. ఆనంద్ వెంకటేష్ ఈ తీర్పును వెలువరించారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలపగలరా?**

**- ఆర్. శివపార్వతి, తిరుపతి**

మీరు విన్నది నిజమే... శివ పార్వతి గారూ.రేవతి అనే మహిళ దాఖలు చేసిన పిటిషన్పై విచారణ సందర్భంగా ఈ తీర్పు వచ్చింది. 2023లో వివాహం చేసుకున్న రేవతికి తన భర్తతో మనస్పర్థలు రావడంతో విడాకుల కోసం కోర్టులో కేసు దాఖలు చేసుకున్నారు. ఈ కేసు కొనసాగుతుండగానే ఆమె పాస్‌పోర్ట్ కోసం ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోగా.. అధికారులు ఆమె భర్త సంతకం కావాలని పట్టుబట్టారు. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై తీవ్రంగా స్పందించిన కోర్టు, ఆర్‌పిఓ అధికారుల ధోరణిని తప్పుబట్టింది. "భార్య పాస్‌పోర్ట్ కోసం భర్త అనుమతి, సంతకం తీసుకోవాల్సిన అవసరం లేదు" అని జస్టిస్ వెంకటేష్ స్పష్టం చేశారు.పెళ్లైన మహిళలను భర్తకు చెందిన వస్తువులా చూడటం సరికాదని, ఇది సమాజంలో మహిళలను తక్కువగా చూసే పురుషాధిక్య ధోరణికి నిదర్శనమని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. "పాస్‌పోర్ట్ కోసం భర్త అనుమతి తీసుకోవాలనే ఆచారం మహిళా సాధికారత వైపు అడుగులు వేస్తున్న ప్రస్తుత సమాజానికి మంచిది కాదు. ఇది పురుషాధిక్యతను సూచిస్తుంది" అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగా లేని సమయంలో కూడా భర్త సంతకం కోసం పట్టుబట్టడం అసాధ్యమైన పనిని చేయమని చెప్పినట్టుగా ఉందని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. వివాహం తర్వాత కూడా మహిళ తన వ్యక్తిత్వాన్ని, స్వతంత్రతను కోల్పోదని, భర్త అనుమతి లేకండానే పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే హక్కు ఆమెకు ఉందని కోర్టు స్పష్టం చేసింది. రేవతి దరఖాస్తును పరిశీలించి, మిగిలిన అవసరాలు తీర్చిన తర్వాత నాలుగు వారాల్లో పాస్‌పోర్ట్‌ను జారీ చేయాలని %ఞూ% అధికారులను కోర్టు ఆదేశించింది. ఈ తీర్పు మహిళలకు మరింత స్వేచ్ఛను, స్వయం ప్రతిపత్తిని కల్పిస్తుందని, వారి హక్కులను సమర్థిస్తుందని మహిళా సంఘాలు స్వాగతించాయి. ఇది %ఞూ% కార్యాలయాల విధానాలలో సానుకూల మార్పులకు దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# లెజెండ్

# స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవకారుడు గయా



ఎందరో వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది విప్లవ వీరులు మరిచి పోలేని, వెల కట్టలేని త్యాగాలు చేశారు. ఆలాంటి వారిలో భారతీయ స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాలుపంచుకున్న భారతీయ విప్లవకారుడు గయా ప్రసాద్ ఎన్నదగిన వాడు. ఆయన గురించి నేటి తరానికి పెద్దగా తెలియక పోవడం శోచనీ యం. గయాప్రసాద్ కటియార్ (20 జూన్ 1900 10 ఫిబ్రవరి 1993) "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్"కు చెందిన విప్లవ వీరుడు. ఆయన 1900, జూన్ 20వ తేదీన నందరాణి, మౌజీరామ్ దంపతులకు కాన్పూర్ జిల్లా బిల్హౌర్ తాలూకా జగదీష్ పూర్ గ్రామంలో జన్మించాడు. ఉన్నత పాఠశాల విద్య తర్వాత ఇతడు కాన్పూర్లో మెడిసినల్ ప్రాక్టీస్ కోర్సులో చేరాడు. తర్వాత ఆర్య సమాజంలో చేరాడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసి యేషన్ (హెచ్.ఆర్.ఎస్.ఎ)కు చెందిన ఇతర విప్లవ కారుల వలె ఆయన కూడా 1921లో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు. 1926లో భగత్ సింగ్, రాజ్ గురులు హోలీ పండగ సందర్భంగా జగదీషాపూర్ వచ్చినప్పుడు వారితో ఆయనకు గట్టి అనుబంధం ఏర్పడింది. ఆయన విప్లవ పార్టీ బాంబులు తయారీ కారులకు చోటు కల్పించడం ముఖ్య మైన చర్యగా ఉండేది. ఆయన ఒక మారుపేరుతో వైద్య శాలను ప్రారంభించేవాడు. ఇతర విప్లవ కారులు ఆయన వైద్యశాలలో పనివారుగా నటించేవారు. ఆ వైద్యశాలలో రహస్యంగా బాంబులు తయారటయ్యేవి. ఆ సందర్భంగా రసాయనాల నుండి వచ్చే వాసనను మందులు తయారు చేయడంవల్ల వచ్చిందిగా చుట్టుపక్కల వారు భావించేవారు. డాక్టర్ బి.ఎస్.నిగం అనే మారు పేరుతో ఆయన ఫిరోజ్పుర్లోని తూరి బజార్లో 1928 ఆగస్ట్ 10 నుండి, 1929 ఫిబ్రవరి 9 వరకూ ఒక ఆసుపత్రి ముసుగులో బాంబుల కారా నా నడిపాడు. దీనిలో శివ్ వర్మ అనే విప్లవకారుడు రామానారాయణ్ కపూర్ పేరుతో, మహావీర్ సింగ్ ప్రతాప్ సింగ్ పేరుతో, చంద్రశేఖర్ ఆజాద్ పండిత్ జీ పేరుతో, సుఖదేవ్ బలే జర్ పేరుతో, జయదేవ్ అనే విప్లవకారుడు గోపాల్ అనే మారు పేరుతో పనిచేసేవారు. పోలీసుల నిఘా చర్యలు అధికం కావడంతో తమ స్థావరాన్ని పరహాస్పూరు మార్చారు.

ఇన్ఫార్మర్ అయిన ఫిరోజ్పూర్ నివాసి కాలూరాం అనే మంగలి స్వంతపని మీద షరహన్పూర్ వచ్చి అక్కడ డాక్టర్ నిగమ్ టను చూసి, గయా ప్రసాద్ గుర్తించి స్థానిక పోలీసులకు ఈ విషయం తెలియ జేశాడు. 1929, మే 13న పోలీ సులు చౌబే పరి ష్ ప్రాంతంలోని వీరి స్థావరంపై దాడి చేసి శివ్ వర్మ, జయదేవ్ కపూర్లను అరెస్ట్ చేశారు. కాన్పూరుకు వెళ్ళిన గయాప్రసాద్ నిధులు సమకూర్చుకోలేక 1929 మే 15న షహ రన్ పూర్కు తిరిగి వచ్చాటడ. అయితే పోలీసులు చుట్టుముట్టి క్షణాలలో ఆయన చేతికి బేడీలు తగిలించారు. ఆయనను పోలీస్ స్టేషన్కు తరలించే సమయంలో గయాప్రసాద్ తన జేబులోని ఒక కాగితంలో కాకోరీ కుట్ర కేసులో నిందితులు తరఫున వాదించిన లక్నో న్యాయ వాదులు చంద్రభాను గుప్త, మోహన్లాల్ సక్సేనాల పేర్లు ఉండటాన్ని గుర్తు చేసుకుని ఆ కాగితాన్ని ఉండ చుట్టుకుని నోటిలో పెట్టుకుని మ్రింగడానికి ప్రయత్నించాడు. అది గొంతులో అడ్డం పడి విపరీతంగా దగ్గు వచ్చింది. నీరు కావాలని కానిస్టేబులు సంజ్ఞ చేసి నీటితో పాటు ఆ కాగితాన్ని మ్రింగివేశాడు. ఆయనను ఇతర హెచ్.ఆర్.ఎస్.ఎ విప్లవకారులతో కలిపి లాహోర్ తరలించారు. అక్కడ ఆయన నిరాహారదీక్ష చేపట్టాడు. లాహోర్ కుట్ర కేసులో విచారించి జీవిత ఖైదును విధించి అండమాన్ సెల్యులార్ జైలుకు తరలించారు. ఆ జైలులో ఖైదీల పట్ల చూపుతున్న అమానవీయ చర్యలకు నిరసనగా ఆయన అక్కడ కూడా 46 రోజుల పాటు నిరాహారదీక్ష చేశాడు. ఆయన హెచ్.ఆర్.ఎస్.ఎ. సహచరుడు మహావీర్ సింగ్ ఈ సమ్మెలో మ-రణించాడు. దానితో ఆయనను ఆ జైలు నుండి తరలించారు. మళ్ళీ 1937లో ఆయనను సెల్యులార్ జైలుకు పంపారు. చివరకు 1946లో విడుదల చేశారు.

స్వాతంత్ర్యానంతరం కూడా తన విప్లవ ధోరణితో రైతుల, కార్మికుల పక్షాన పోరాడాడు. ఫలితంగా 1958లో 6 నెలలపాటు, మళ్ళీ 1966-68లో ఒకటిన్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు.

ఆయన 1993, ఫిబ్రవరి 10వ తేదీన మరణించాడు. ఆయన జ్ఞాపకార్థం 2016, డిసెంబర్ 26వ తేదీన భారత తపాలాశాఖ ఒక స్మారక తపాలాబిళ్ళను, ఫస్ట్ డే కవర్‌ను విడుదల చేసింది.2002లో విడుదలైన "ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్" అనే సినిమాలో ఆయన పాత్రను నీరజ్ షా పోషించాడు.

జూన్ 20...గయాప్రసాద్ కటియార్ జయంతి సందర్భంగా

**రామ కిష్టయ్య సంగన భట్ల.**
**9440595494**

పాఠకుల లేఖలు




## ముఖచిత్ర కథనం

ఈ వారం ముఖ చిత్ర కథనంగా నాన్నల దినోత్సవం ప్రచురించిన కథనం బాగుంది. వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. రచయితకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**

**– లింగమనేని రాజేష్, అనపర్తి**

**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**

**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

సాహిత్యం

## రక్తసిక్తమైన నేలలో గాయాలెన్నో

యుగాలు సంధి వ్యవస్థలో విద్వేషాలు
యుద్ధ గర్జనలలో మ్రోగిన తూటాల శబ్దాలు
తరతరాల జ్ఞాపకాల్లో యుద్ధ తంత్రాలెన్నో
మనస్తత్వాన్ని గెలవలేని నిజాలు అన్నీ...
కరుణచూపని కవాతుల మెరుపులు
వెలుగులను చీకట్లోకి నెట్టేసుకుంటూ
ప్రేమ పువ్వులను సమాధుల పై చల్లుతూ
శాంతి మంత్రం దిక్సూచులు కనుగొనలేక...
యుగయుగాల సంస్కృతిని మరిచిపోతూ
వారసత్వపు గీతాన్ని ఆలపించలేక
గాంధీ ,బుద్ధుడిల బోధనలు అందించలేక
ఆధునికపు అవతారం కొత్త ఆయుధం
సమకూర్చే..
జాతి వైరాల అడ్డ నిలువు గీతల్లో జగతి అంతా
ముక్కలుగా చీలుతుంటే
మతాల భిన్నత్వములో ఏకత్వం లేక
ఆలోచనలు మౌనపు యుద్ధం చేస్తున్నాయి..
రక్తసిక్తపు భూమి మీద గాయాలెన్నో
ఆధిపత్యపు దరహాసం లో కూలిన కంఠాలన్నీ
చరిత్రలో నిలిచిన తారీకుల జ్ఞాపకాల్లో
నేలరాలి చిరునామాలేని సైనికులు ఎందరో..
ఆయుధపు పోటీల్లో గెలుపోటముల పోరాటం
రాజ్యంపై రాజ్యం చలాయించే పెత్తనం
తిండికి లేకుండా గర్జనలు చేసే దేశాల్లో
అన్యాయాలు అక్రమాలే రాజ్యమేలుతాయి

**కొప్పుల ప్రసాద్ –9885066235**

## మధ్యతరగతి నాన్న

నీ కళ్ళల్లో ఆనందం కోసం
తన కళ్ళల్లో కన్నీళ్ళు దాచుకుని
నీ మోములో చిరునవ్వు కోసం
తన కంఠంలో గరళాన్ని నింపుకుని
నీ క్రొత్త స్కూటర్ కోసం
తను డొక్కు సైకిల్ తో సర్దుకుని
నీ ఫ్యాషన్ బట్టలు కోసం
తను చిరిగిన దుస్తులు వేసుకుని
నీ బ్రాండు షూల కోసం
తను పాత చెప్పులు తొడుక్కుని
నీ హార్లిక్స్,బోర్నవిటాల కోసం
తను టీ నీళ్ళతో సరి పెట్టుకుని
నీ రెస్టారెంట్ ఖర్చుల కోసం
తను ఇంటి ఖర్చులు తగ్గించుకుని
నీ కార్పొరేట్ చదువులకోసం
తను నెలసరి పద్దు దిద్దికుని
నీ ఆరోగ్యం బాగుండటం
కోసం
తను అనారోగ్య
సమస్యలను తట్టుకుని
నీ భవిష్యత్తు బాగుకోసం
ఇంటి బాధ్యతలన్ని
భుజాన వేసుకుని
రాజీ లేని జీవన
పోరాటంలో
అన్నిటికి రాజీ పడుతూ
రాజులా నిన్ను
కాపాడుతూ
నిత్య కృషీవలుడు గా
నిరంతర శ్రామికుడు గా
ప్రతి క్షణం బ్రతుకు భరోసా ఇస్తూ
అను నిత్యం వెలుగునిస్తూ
కరిగే క్రొవ్వొత్తి...నాన్న
మన మధ్యనే ఉన్న



మధ్యనే ఉన్న
మధ్యతరగతి నాన్న...

**కయ్యూరు బాలసుబ్రమణ్యం**
**7780277240**

# కల్తీ నెయ్యి- పాత్రధారులు0 సూత్రధారులు!!

తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి ప్రసాదం లో లడ్డూకి భక్తుల్లో అచంచల భక్తి,విశ్వాసాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీక! స్వామి వారి లడ్డూ ప్రసాదం కి వినియోగిస్తున్న నెయ్యి గతంలో కర్ణాటక ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న (నందిని బ్రాండ్)డైరీ నుంచి సరఫరా చేసేవారు.ఆ క్రమంలో 2023 సంవత్సరంలో ఆ డెయిరీ సంస్థ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడమనీ,టిటిడికి తక్కువ ధరకు నెయ్యి సరఫరా చెయ్యలేమని టెండర్ల దశలోనే వైదొలిగారు.టెండర్లను దక్కించుకున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఏఆర్ డైరీ, వైష్ణవి డైరీలను ముందు పెట్టి ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన భోలే బాబా ఆర్గానిక్ డైరీ ప్రైవేట్ లిమిటెడ్ నెయ్యి సరఫరా చేయడం, అందులో కల్తీ జరిగిందన్న ఆరోపణలు పెద్దయెత్తున రావడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం మారడం రాజకీయ ఆరోపణలు,ప్రత్యారోపణలు పెద్దయెత్తున చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కేంద్ర దర్యాప్తు సంస్థ సి.బి.ఐ.నేతృత్వంలో మరో దర్యాప్తు బృందం చేపట్టిన విచారణలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని దర్యాప్తు బృందం విచారణలో వెల్లడి అయినట్లు సి.బి.ఐ న్యాయవాది నిందితుల బెయిల్ పిటిషన్ల విచారణ సందర్భంగా రాష్ట్ర హైకోర్టుకి తెలియపరిచారు.భోలే బాబా డైరీ కి అసలు పాల సేకరణ,నెయ్యి ఉత్పత్తి చేసే వ్యవస్థే లేదని, వారు సరఫరా చేసింది పామాయిల్ తో కొన్ని రసాయనాలు కలిపి నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు సి.బి.ఐ. దర్యాప్తులో తేలిన వైనం స్పష్టం అయింది.ఇక్కడ దేవస్థానం అధికారులు అలా కోట్ చేసిన తక్కువ ధరలకు కల్తీ లేని నెయ్యి సరఫరా చేయడం సాధ్యమేనా అనేది కనీసం విచారించలేదు! వాళ్ళు సరఫరా చేస్తున్నది కల్తీ నెయ్యి అని పరీక్షల్లో బహిర్గతం అయిన తర్వాత ఆ ధరలకు ఎలా సరఫరా చేయగలరు అన్న ప్రశ్న ఉత్పన్నం అయింది. అంటే టెండర్లను ఆమోదించే దశలోనే ఇలాంటి మౌలిక అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.ఇదే భోలే బాబా డైరీ



తిరుపతి నగరం లోని ఓ చిన్న డైరీ ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాలకు కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారని వార్త! విజయవాడ దుర్గమ్మ, శ్రీశైలం,( శీకాళహస్తి, కాణిపాకం,ద్వారకా తిరుమల వంటి పుణ్యక్షేత్రాలకు భోలేబాబా డైరీ వెనకుండి పరోక్షంగా కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు! తిరుపతి లోని డైరీకి కమిషన్లు చెల్లించి ఆ కంపెనీ పేరుతోనే కల్తీ నెయ్యి పంపినట్లు అధికారులు దర్యాప్తులో నిర్ధారించారు. మరి ఆ లావాదేవీలకు ఎవరు బాధ్యత వహించాలి? ఎవరు దోషులు? ప్రభుత్వం ఆ దిశగా ఏమి చర్యలు తీసుకుంటుంది తెలియదు! .అయితే ఇక్కడ మనం గమనించవలసిన మరో అంశం సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి టిటిడి దేవస్థానం మాజీ ఈవో, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం తాను నెయ్యిలో కల్తీ జరుగుతుందనీ ల్యాబ్ రిపోర్ట్ ద్వారా స్పష్టమైందని హెచ్చరించినా అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పట్టించుకోలేదని వాపోయారు.రుచి,శుచి తో పాటు లడ్డు పవిత్రతను దేవస్థానం పాలకమండలి కాపాడాలి. కల్తీ నెయ్యి ద్వారా స్వామి వారికి అపచారం జరిగిందని అందుకు ప్రాయశ్చిత్తం కోసం వేడుకుంటున్నానని మీడియా ముందు సుబ్రహ్మణ్యం గారు ఆవేదన వెలిబుచ్చారు. సుబ్రహ్మణ్యం గారు ఇంకో మాట కూడా చెప్పారు,అసలు పాలకమండలి సభ్యులకు హిందూ ధర్మం గురించి తెలియదని! అంటే పాలకులు రాజకీయ అవసరాలకు హిందూ ధర్మాన్ని మంటగలిపారు! ఇంతకంటే దుర్మార్గం ఏముంటుంది? ఇక్కడ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా న్యాయస్థానాలు,ప్రజా ప్రతినిధులు ఇలా దేశంలో ఎన్ని సంస్థలు డైరీల పేరుతో కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారు, వాటిపై నిఘా ఉందా? ఈ భోలే బాబా డైరీ ఇతర సంస్థలకు సరఫరా చేసిన కల్తీ నెయ్యి పై విచారణ చేయాలి కదా? ఇదే డైరీలు దేశంలోని ఇతర దేవాలయాలకు సరఫరా చేసిన నెయ్యి పై ఎవరు విచారించాలి? స్వామి వారికి సంబంధించిన భక్తుల మనోభావాలకు భంగం కలిగింది. అసలు ఇలాంటి కల్తీ నెయ్యి వాడకం వలన ప్రజారోగ్యం మాటేమిటి?నేతి బీరకాయలో నెయ్యి లేదు, అయినా ప్రమాదం లేదు,నష్టం లేదు.కానీ నేతి మిఠాయిలో మాత్రం కల్తీ నెయ్యి కచ్చితంగా ఉంది.అది వినియోగదారుల ఆరోగ్యానికి హానికరం! ఒక్క నెయ్యి మాత్రమే కాదు, పాలు కూడా పెద్దయెత్తున నకిలీ పాలు దేశవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయి.వీటి నాణ్యతా ప్రమాణాలు పరీక్షించడానికి తగినన్ని పరీక్షశాలలే లేవు? ఆంధ్రప్రదేశ్ లో కల్తీ పాల నిర్ధారణకు హైదరాబాద్ లో పరీక్షించాలి అంటే మనం నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎంత ఉదాసీనంగా ఉన్నామో ఆశ్చర్యం కలుగుతుంది!సంవత్సరాల తరబడి కల్తీ నెయ్యి సరఫరా చేస్తూ అన్ని స్థాయిల్లో వ్యాపారానికి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నడిపిస్తున్నవారు పరీక్ష శాల ఇచ్చే నివేదికలు కూడా తమకు అనుకూలంగా వచ్చేలా జాగ్రత్త పడలేరని చెప్పే పరిస్థితి ఉందా? అంతే కాదు, ఆ సంస్థ ఇప్పటికీ అదే వ్యాపారం కొనసాగిస్తుందా లేక మూతపడిందా అన్నది ఎవరికీ తెలియదు,పట్టదు?ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇప్పటికి మూడు డైరీల బాగోతం మాత్రమే బయట పడింది, దేశంలో ఇంకా ఎన్ని డైరీలు ఈ విధంగా డైరీల ముసుగుతో కల్తీ నెయ్యి వ్యాపారం చేస్తున్నారో సమాధానం లేని ప్రశ్న! ఇప్పటికైనా పాలకులు, న్యాయస్థానాలు పాలు,నెయ్యి, ఇతర ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు,తగినంతమంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించడంపై దృష్టి పెట్టాలి.పాలకులు బాధ్యతారాహిత్యంగా ఉంటే ఎలాంటి అనర్థాలు జరుగుతాయి/ా తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం ఒక చక్కని ఉదాహరణ!

**గరిమెళ్ల రామకృష్ణ, . 7569972058**

సూర్య
www.suryaa.com
22.6.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ



# అసలైన హీరోలు

రవికి వేసవి సెలవులు అంటే చాలా ఇష్టం. ఎందుకంటే వేసవి సెలవులు రాగానే తన అమ్మమ్మ, తాతయ్య దగ్గరికి వెళ్లే అవకాశం ఉంటుంది. వారిది రాయలసీమలో ఒక పల్లెటూరు. రవి హైదరాబాదులో ఉంటాడు. తన తల్లి ఒక డాక్టర్. తండ్రి వ్యాపారవేత్త. రవి ఒక ప్రైవేట్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నాడు. పరీక్షలు అయిపోగానే సెలవులు వచ్చాయి. రవి తన అమ్మమ్మ, తాతయ్య దగ్గరికి బయలుదేరాడు. ఆ ఊరికి వెళ్ళాక, రవి రోజంతా అక్కడ ఉన్న పిల్లలతో సరదాగా ఆడుకుంటూ ఉండేవాడు. ప్రతిరోజు రాత్రి భోజనం చేసే సమయంలో అమ్మమ్మ తనకి కథలు చెబుతూ ఉండేది. ఎలాంటి కథలు అంటే దేవుళ్ళు, రాజుల కథలు చెప్తూ ఉండేది. ఒక రోజు రవి అమ్మమ్మతో "ఎప్పుడూ దేవుళ్ళు,రాజుల కథలేనా! నాకు సూపర్ మాన్, బ్యాట్ మాన్ లాంటి సూపర్ హీరోల కథలు చెప్పొచ్చు కదా " అని అడిగాడు. అప్పుడు అమ్మమ్మ చిరునవ్వుతో "బాబూ! వాళ్ళు కేవలం సినిమాలో కనిపించే హీరోలు. నిజంగా మన జీవితాల్లో ఉన్న అసలైన హీరోలు గురించి చెప్పమంటావా?" అని అంటుంది. వెంటనే రవి "నిజమైన హీరోలా! ఎవరు అమ్మమ్మా? "అని అడిగాడు. "మన జీవితాల్లో ఉన్న అసలైన హీరోలను మనం ప్రతిరోజు చూడలేము... ఎందుకంటే వాళ్లు దేశ సరిహద్దుల్లో ఉంటూ మన దేశాన్ని కాపాడుతూ ఉంటారు. వారే మన సైనికులు" అని అన్నది అమ్మమ్మ. అప్పుడు రవి అమ్మమ్మతో "నిజంగా సైనికులు అంత గొప్ప వాళ్ళా? వాళ్ల గురించి నాకు ఒక కథ చెప్పొచ్చు కదా" అని అడిగాడు. అప్పుడు అమ్మమ్మ "అది 2016 సంవత్సరం సెప్టెంబరు 18వ తేదీ. ఆరోజు జమ్మూ కాశ్మీర్ లోని ఉరి అన్న ప్రాంతంలో భారత ఆర్మీ క్యాంపుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఆ దాడిలో 19 మంది భారత సైనికులు అమరులయ్యారు. ఆ వార్తతో దేశమంతా దద్దరిల్లింది. అప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేశంతో కాకుండా ఆలోచనతో స్పందించారు. వెంటనే మన సైన్యానికి ఒక గోప్యమైన పనిని అప్పగించారు. భారత సైన్యంలో ఉన్న పారా స్పెషల్ ఫోర్స్ రహస్యంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోకి ప్రవేశించి, ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు నిర్వహించే ప్రణాళికను రూపొందించారు. దానికి 'సర్జికల్ స్ట్రైక్స్' అని పేరు పెట్టారు. సెప్టెంబర్ 28-29, మధ్య రాత్రి మన ధైర్యవంతులైన సైనికులు అంధకారాన్ని చీల్చుతూ, చాటుగా పాక్ అక్రమిత ప్రాంతంలోకి ప్రవేశించి, ఉగ్రవాద శిబిరాలను గుర్తించి, వాటిని ధ్వంసం చేశారు. మన సైనికులు హెలికాప్టర్లలో కొండల మీదుగా వెళ్లి ఈ పని చేశారు. ఈ దాడిలో సుమారు 38 ఉగ్రవాదులు చనిపోయారు" అని చెప్పింది. వింటున్న రవి "అమ్మమ్మా! అంత ధైర్యంగా ఆపరేషన్ చేసిన వాళ్లు నిజంగా సూపర్ హీరోలే కదా?" అని అన్నాడు. దానికి అమ్మమ్మ "అవును బాబూ! వాళ్లకి సూపర్ పవర్స్ లాంటివి లేకపోవచ్చు కానీ ధైర్యం, శిక్షణ, దేశభక్తి అన్నీ కలిపి వాళ్లని నిజమైన హీరోలని చేశాయి. రవిని ఆ కథ చాలా సేపు ఆలోచింపజేసింది. ఆ ధ్యాసలో పడి తినడం కూడా మర్చిపోయాడు. రవి అమ్మమ్మతో "అమ్మమ్మా! నాకు ఆర్మీలో చేరాలని ఉంది. ఆర్మీలో చేరి నేను దేశానికి సేవ చేస్తాను"అని అన్నాడు. దానికి అమ్మమ్మ "బాబూ! అది చాలా గొప్ప లక్ష్యం. ఆర్మీలో చేరాలి అంటే ముందు నువ్వు బాగా చదువుకోవాలి. నైతిక విలువలు బావుండాలి. అప్పుడు నువ్వు ఆర్మీలో చేయగలవు!" అని చెప్పింది. "అలాగే అమ్మమ్మా!" తలూపాడు రవి నవ్వుతూ.

**-పల్లా దీపిక ,**
**మొబైల్: 8639695670**





## GENIUS CAN FIND DIFFERENCES



సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
22.6.2025

ఈ వారం కథ

# స్వేచ్ఛాజీవి



ఆమె రోజూ పార్క్ కు వస్తోంది ఒంటరిగానే.. రఘురాం ప్రతి రోజూ ఆమెను గమనిస్తున్నాడు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవ చేసి రిటైర్ అయ్యాడు అతను. ఆఫీసులో పనిచేసినప్పుడు అలసిపోవడం .. ఒక్కోసారి.. ఒక్కోసారి ఏమిటి.. చాలాసార్లు లేట్ అవర్స్ లో ఇంటికి చేరేవాడు అతను. రిటైర్ అయ్యాక ఎంతో తీరిక. కాలక్షేపానికి ఎన్నో ఆయుధాలు.. బుక్స్, టివి, నెట్ ఇత్యాదివి. ప్రతిరోజూ మార్నింగ్ వాక్ చేస్తాడు. ఈవెనింగ్ ఇలా పార్క్ కు వస్తాడు. ఓ రెండు గంటలు కూర్చుంటాడు. నడుస్తాడు. మొక్కల సౌందర్యాన్ని చూస్తూ ఆనందిస్తాడు.

అలాగే, ఆమెది నడికారు వయస్సు అయినా, అలా కనిపించదు. ఓ చివర బెంచ్ మీద కూర్చుంటుంది. కూనిరాగాలు తీస్తుంటుంది. లేచి, అక్కడ ఉన్న బారులు తీరిన మొక్కల శ్రేణుల మధ్య ఉన్న దారిలో గెంతులేస్తుంది. పరిగెడుతుంది. అలా తిరుగుతూ చిన్న పిల్లలు కనిపిస్తే ఎత్తుకుంటుంది. ముద్దాడుతుంది. వారిని జారుడు బండ వద్దకు తీసుకు వెళ్లి పై నుంచి వదులుతుంది. వారు లేచి కేరింతలు కొడుతుంటే, తనూ చప్పట్లు కొడుతూ కేకలు వేస్తూ ఆనందిస్తుంది. పిల్లల్లో పిల్లగా ప్రవర్తించే ఆమెను చూస్తోంటే రఘురాంకు ఒకటే సందేహం. తను ఏ తోడూ లేకుండా ఇలా ఒంటరిగా వస్తుంది. ఇంట్లో పనేమీ ఉండదా! అదీగాకుండా, సాయంత్రం చీకటి పడిందంటే ఆడవారికి ఎన్నో పనులుంటాయి కదా!

రఘురాం తన భార్యను అడిగాడు, పార్కుకు తనతో రమ్మని, తోడుగా...

ఆ ఆలి మూతిని మూడు వంకర్లు తిప్పి.. "చాల్లే.. నాకు అంత అదృష్టం కూడానా.. ఈ పనులన్నీ ఎవరు చేస్తారు? వంట ఎవరు చేస్తారు? రెండు, మూడు ఆదరువులు లేకపోతే ముద్ద దిగదు. మీకంటే రిటైర్మెంట్ ఉంది కానీ, మా ఆడవాళ్ళకు లేదుగా!" అని రిటార్ట్ ఇచ్చింది. పాపం, ఇక కిక్కురు మనలేదు రఘురాం.

అలా అలా నడుచుకుంటూ వస్తున్న ఆమె రఘురాం కూర్చున్న బెంచ్ ముందునుంచీ నడవసాగింది. ఇక ఉండబట్టలేక అతనే పలకరించాడు ఆమెను.

"చూడండీ.. ఒక్క మాట.." ఆమె ఆగింది. ఏమిటన్నట్టు చూసింది. "మిమ్మలిని రోజూ గమనిస్తున్నాను. ఇలా ఒంటరిగా వచ్చి, ఇంత ఆనందంగా పార్కంతా చిందులు వేస్తూ తిరుగుతున్నారు.. మీ పేరును తెలుసుకోవచ్చా? "అడిగాడు." ఓ.. తప్పకుండా.. నా పేరు హిమబిందు.." చెప్పింది కళ్ళను ఆల్చిప్పల్లాగా వెడల్పు చేసి.. "నైస్ నేమ్.. మీ వారు...!""" అయామ్ సింగిల్.. "చెప్పింది. "ఓ.. ఐసీ.. నా

ే ఎ ం ు ు

రఘురాం.. """ నేను అడగలేదే..!" గల గలా నవ్వింది. ఆమెనే తిరిగి అడిగింది." మీరేం చేస్తుంటారు?" అని. "నేను గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిని.." రిటైరయ్యారా! నమ్మశక్యంగా లేదు! మీ సర్టిఫికెట్ లో డేట్ ఆఫ్ బర్త్ పది సంవత్సరాలు ఎక్కువ పడి ఉంటుంది. "తన ఛాతీ ఎంతో విశాలంగా ఉప్పొంగినట్లు ఫీలయ్యాడు రఘురాం. "నిజంగానా! "అతనిలో ఎంతో ఆనందం. అతనే అడిగాడు ఆమెను తిరిగి. "ఇంకా.. మీరెందుకు పెళ్లి చేసుకోలేదు "అని. "పెళ్ళా.. ట్రాష్.. నాకిష్టం లేదు.." "అదేమిటి?""" కొద్దికాలం సహజీవనం చేశాక అది బ్రేక్ అప్ అయింది.. అంతే.. "అతి తేలికగా చెప్పింది ఆమె." అయి-ంతేనేం.. తిరిగి చట్టప్రకారం చేసుకోవలసింది.." "చెప్పానుగా.. నా దృష్టిలో పెళ్ళి అనేది ఒక గుదిబండ. అతనికి వంట చేయాలి. అతను చెప్పినట్లు వినాలి. అతని దాష్టీకంను భరించాలి. ఓహ్ ( నా వల్ల కాదు. బ్రతకటానికి బోటిక్ నడుపుకుంటూ, నలుగురికి ఉపాధి కల్పిస్తూ, నా ఇష్టం వచ్చినట్లు.. ఇష్టానుసారంగా.. ఇలా.. కాలక్షేపానికి బోలెడు వ్యాపకాలు ఉన్నాయి. ఇక మొగుడెందుకు?" ఎంతో హుషారుగా మాట్లాడుతోంది.. 'ఏమిటి.. ఈవిడ పవిత్ర హిందూ వైవాహిక జీవితాన్ని అతి తేలికగా తీసి పారేస్తోంది. 'అనిపించింది రఘురాంకు." పార్క్ లో ఫలానా ఆవిడ కలిసింది. ఆమె భావాలు ఇలా ఉన్నాయి.. అని ఉబుసుపోక కబుర్లప్పుడు మీ శ్రీమతి గారితో అనకండెం.. ఆమె ఆలోచనల్లో పడితే మీ పరిస్థితి..హ్యాపీగా రిటైరయ్యారు. ఆనందంగా ఉండండేం.. బై.. రేపు కలుద్దాం.. "అంటూ కొమ్మల మీద వాలిన సీతాకోక చిలుకలను పట్టుకోడానికి ఉరుకుతూ, పసిపిల్లలా గెంతులేయసాగింది హిమబిందు..

**పంతంగి శ్రీనివాస రావు ,సెల్: 9182203351**.

## బుడత కథ

బుడతలు రాసిన బుజ్జి కథలు దేవుడిచ్చిన గొప్ప వరం బాల్యం. ఎలాంటి అరమరికల్లేకుండా గడిచిపోయే నిష్కల్మశమైన జీవితం బాల్యం. ఇది అమూల్యమైనది, వెలకట్టలేనిది. అందుకే బుడతలు ఏది రాసినా అవన్నీ నిజాలే ఉంటాయి. చిట్టి పొట్టి నడకలతో బడికి వెళ్లి తరగతి గదిలో పాఠాలు వింటూ చదువుతూ, గురువుల సూచనలతో కథలు, గేయాలు చదువుతూ తమ చిట్టి పొట్టి చేతులతో రచనలు చేస్తూ బాలసాహిత్యంలో కదం తొక్కుతున్నారు.

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో నీతిని బోధించే మంచి కథలను పెద్దలు చెప్పేవారు. మరిప్పుడు అవి విచ్ఛిన్నమై, ఎవరికి వారుగా ఉంటున్నారు. పిల్లలకు కథలు చెప్పేవారే కరువయ్యారు. వారికి నైతిక, సక్రమ ప్రవర్తనను తెలియజేపే బాధ్యతను నేడు బాల సాహిత్యకారులు తమ భుజాల మీద మోస్తున్నారనటంలో ఎంతమాత్రం సందేహం లేదు. వీరు కథలను రాస్తూ పిల్లల చేత చదివిస్తున్నారు. పిల్లలకు పెద్దవాళ్లు లేని లోటును తీరుస్తున్నారు. మన రాష్ట్రంలో బాల సాహిత్యానికి విశేష కృషిచేస్తూ బడిపిల్లల రచనలను బాల చెలిమి ప్రచురణలుగా పుస్తకాలుగా ముద్రించడం ఆనందదాయకం. చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ బాల సాహిత్యానికి ఇస్తున్న ప్రోత్సాహం వెన్నుదన్ను వెలకట్టలేనిది. బాల సాహిత్యానికి అకాడమీ ఊపిరులూదుతున్నది. 'సిద్దిపేట బడిపిల్లల కథలు'




ఎన్నో సంకలనంగా తీసుకువచ్చి ఆర్థికంగా రచయి-తలను, చిన్నారులను ప్రోత్సహిస్తున్నది. బడి పిల్లలను బాల రచయితలుగా తీర్చిదిద్దుతున్నది. ఈ పుస్తకంలో మొ-త్తం 27 కథలున్నాయి. ప్రతి కథలో ఏదో ఒక చక్కటి నీతి, కథకు తగిన చిత్రాలను అందించడం అదనపు బలం.ఆడపిల్లలను తక్కువ చూడకుండా మగపిల్లలతో సమానంగా పెంచాలనే సందేశంతో 'ఆడపిల్ల ఆప్యాయత' కథను సాయికుమార్ చక్కగా వర్ణించిన విధానం ఆకట్టుకునే విధంగా ఉన్నది. మగ పిల్లలను ఎక్కువ చేస్తూ, ఆడపిల్లలపై వివక్ష చూపే తల్లిదండ్రులకు కనువిప్పు కలిగించే చక్కటి కథ ఇది. మరో కథ 'అత్యాశ'. ఇందులో మనిషికి ఆశ ఉండాలి, కానీ అత్యాశ మరి ప్రమాదకరం. అత్యాశతో ఉండేవారికి జీవితంలో అపాయాలు ఎదురవుతాయనే నీతిని సృజన్‌కుమార్ వివరించాడు. చిన్నారి శ్రీజ రాసిన 'స్నేహం విలువ' కథ స్నేహానికి డబ్బు, అందం, ఆకారం, కులమతాలతో సంబంధం లేదు. అందరూ కలసిమెలిసి ఉంటూ ఒకరికొకరు సహాయం చేసుకోవడమే స్నేహం గొప్పతనం అంటూ చక్కగా వివరించిన విధానం బాగుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల ఆరోగ్యంగా జీవిస్తాం. ఎలాంటి రోగాలు దరిచేరవు అనే సందేశంతో 'ఆరోగ్యం' అనే కథలో శివలీల చక్కగా వివరించింది. ఈ కథను చదివితే ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే ఆలోచన కలుగుతుంది. తేజశ్రీ రాసిన 'అంగట్లో అన్యాయం' కథలో అపకారికి ఉపకారం చేసేవారే గొప్పవారు. మనకు కీడు చేశారని మనసులో పెట్టుకోకుండా మంచి చేయాలని, చిన్నారి రాసిన ఈ కథ పాఠకులను ఆలోచింపజేస్తుంది. అందరూ కలసి ఉంటేనే సుఖం ఉంటుంది. ఎవరికి వారుగా ఉంటే కష్టాలే అని 'చెరువు' కథలో అనూష వివరించిన తీరు చాలా బాగుంది. ఇంకా 'చెలిమి', 'మంచి మిత్రుడు', 'దానం విలువ' వంటి ఎన్నో కథలు మంచి సందేశంతో కూడుకొని ఉన్నాయి. ఈ పుస్తకంలోని ప్రతి కథ దేనికదే గొప్పది అని చెప్పవచ్చు. ఇలాంటి కథలు మరెన్నో చిన్నారుల కలం నుంచి జాలువారాలని కోరుకుంటూ వారికి అభినందనలు. 'సిద్దిపేట బడిపిల్లల కథలు' పుస్తకానికి చిత్రకారుడు కూరెళ్ల వేసిన కవర్‌పేజీ ఆకర్షణీయంగా ఉన్నది.

**యాడవరం చంద్రకాంత్ గౌడ్, 94417 62105**

## విషపూరిత సంబంధాలు... మౌనంగా సహిస్తే, మనసు ముక్కలవుతుంది

వారిని మార్చే ప్రయత్నం వృథా – మీరు మారండి. విషపూరిత ప్రవర్తన వ్యక్తుల నుండి జాగ్రత్తల. మీ జీవితంలో అతిగా నియంత్రించే, మీ విలువను తగ్గించే విషపూరిత వ్యక్తులు ఉంటే, వారి ప్రభావం మీ మానసిక ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. అలాంటి వ్యక్తుల తో సంబంధాలు మీ ఆత్మవిశ్వాసాన్ని, సంతోషాన్ని క్రమంగా దెబ్బతీస్తాయి. విషపూరిత ప్రవర్తన టాక్సిక్ బిహేవియర్ వ్యక్తులు ఇతరుల భావోద్వేగాలు, ఆత్మవిశ్వాసం మరియు మానసిక శాంతిని ప్రతికూలంగా ప్రభావితం చేసే వ్యక్తులు. వీరు మనలో కలిసినట్లుగా ఉంటారు. మనతో బాగున్నట్లుగా ప్రవర్తిస్తూనే మన పై ఆజమాయిషీ చేస్తూ ఉంటారు. మానసిక ఆటలు గ్యాస్ లైటింగ్, మానిప్యులేషన్ చేస్తూ ఉంటారు. కారణం లేకుండానే అనవసరంగా విమర్శిస్తారు. ఇతరుల సంతోషాన్ని చూడలేరు.

విషపూరిత వ్యక్తుల లక్షణాలు: అతిగా నియంత్రించడం: మీ నిర్ణయాలు, స్నేహాలు, దైనందిన కార్యకలాపాలను వారు నియంత్రించడానికి, ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తారు.

తక్కువ చేయడం: మీ విజయాలు, భావాలను తరచుగా అణచివేస్తారు లేదా హాస్యాస్పదంగా చూపిస్తారు. ఇతరుల ముందు తక్కువగా చేసి మాట్లాడుతూ ఉంటారు. ఎప్పుడూ తప్పు మీదే: ఏ సమస్య వచ్చినా దానికి మీరే కారణం అని నొక్కిచెప్పడం. నా ప్రమేయం ఏమి లేదు. నాది కాదు తప్పు నీదే అనే విధంగా చెపుతూ ఉంటారు.

స్వీయ తృప్తిని పొందడం: మీరు బాధపడుతున్నారని తెలిసినా, క్షమించమని అడగకుండా మళ్లీ అదే పని చేయడం. దాని వల్ల స్వీయ తృప్తిని పొందుతారు. టాక్సిక్ బెహేవియర్ ఎలా గుర్తించడం (రెడ్ ఫ్లాగ్స్) టాక్సిక్ బెహేవియర్ గుర్తించడం లో చాలా ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎదుటి వ్యక్తి నమ్మకంగానే ఉంటాడు. అంత సులభంగా గుర్తించలేము కానీ కొన్ని సంకేతాల ద్వారా ఎదుటి వ్యక్తి ప్రవర్తన విశ్లేషణ చేసుకోవచ్చు. మీరు అతని సమక్షంలో కలివిడిగా ఉండడానికి ఇబ్బందిగా ఉంటుంది. అతడు ఎదురుపడగానే ఆత్మవిశ్వాసం క్రమంగా తగ్గుతుంది. మీ భావాలను ఎప్పుడూ అసహ్యించుకుంటారు లేదా అణచివేస్తారు. మీలో ఉన్న సాధించాలనే తపన తన కుటిలమైన ఆలోచనతో దెబ్బతీయడానికి ప్రయత్నిస్తాడు. విషపూరిత వ్యక్తులు ఎందుకు ఇతరులను నియంత్రిస్తారు? విషపూరిత వ్యక్తులు తరచుగా అసురక్షిత భావాలతో ఇన్ సెక్యూరిటీ తో బాధపడతారు. ఇతరులను తక్కువ చేయడం ద్వారా తాము ఉన్నతంగా భావించుకుంటారు. శక్తిని కోల్పోయే భయం ఉంటుంది. కాబట్టి, ఇతరులను నియంత్రించడం ద్వారా తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటారు. నార్సిసిజం లేదా సైకోపాతిక్ ట్రెండ్స్ ఉండవచ్చు. అసలేం జరుగుతది-టాక్సిక్ బెహేవియర్ వ్యక్తులతో అలాగే ఉండిపోతే భవిష్యత్తులో తీవ్రమైన ప్రభావాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మానసికంగా తక్కువ ఆత్మవిశ్వాసం, నిరంతరం ఆందోళన డిప్రెషన్ లాంటి లక్షణాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. శారీరకంగా నిద్ర సరిగా రాకపోవడం, తలనొప్పి, కడుపు నొప్పి, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి వాటి పై ప్రభావం చూపుతుంది. విషపూరిత వ్యక్తులతో ఎలా వ్యవహరించాలి-టాక్సిక్ బెహేవియర్ వ్యక్తుల ప్రవర్తనను ఓపికగా భరించకండి. మీకు అసౌకర్యం కలిగించే పరిస్థితుల నుండి దూరంగా ఉండండి. అవసరమైతే, వారితో సంభాషణను తగ్గించండి. సోషల్ మీడియాలో కూడా దూరం ఉండండి. సపోర్ట్ సిస్టమ్ ను వృద్ధి చేసుకోవాలి. విశ్వసనీయులైన స్నేహితులు, కుటుంబ సభ్యులతో మీ భావాలను పంచుకోండి. ఎమోషనల్ రెస్పాన్స్‌లను తగ్గించండి. వారు మిమ్మల్ని ప్రేరేపించడానికి ప్రయత్నిస్తే, రియాక్ట్ అవ్వకండి. అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించండి. ప్రొఫెషనల్ సహాయం తీసుకోవడంలో వెనుకడుగు వేయవద్దు. కోలుకోవడం ఎలా-సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచుకోవాలి. ప్రపంచం లో మీరు ఒక యూనిక్ అని, మీరు విలువైన వ్యక్తి అని గుర్తుంచుకోవాలి. మీరు తప్పు చేయకపోయినా, విషపూరిత వ్యక్తులు మిమ్మల్ని బలవంతంగా తప్పు చేశావు అని ప్రభావితం చేసినప్పటికీ క్షమాపణలు అడగ వలసిన అవసరం లేదు. ఎలాంటి పరిస్తితులనైనా ఎదుర్కోగలననే మానసిక ధైర్యం పెంపొందించుకోవాలి. **– డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి– 9703935321**

సూర్య
www.suryaa.com
22.6.2025
ఆదివారం అనుబంధం

# ఇవి తింటే 24 గంటల్లో నిద్రలేమి సమస్యకు చెక్..



నిద్రలేమి లేదా ఇన్సోమ్నియా సమస్యతో బాధ పడే వారి సంఖ్య ఈ రోజుల్లో వేగంగా పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా నిద్రలేమి సమస్య వ్యాపిస్తోంది. వృద్ధులతో పాటు యువత కూడా సరైన నిద్రలేక అనారోగ్యం బారిన పడుతున్నారు. అయితే నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టడానికి ఆహారంలో మార్పులు చేయాలని.. ఈ చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుందని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ ఆహారం తినడం వల్ల ఒక్క రోజులోనే ఫలితాలు కనిపిస్తాయని చెబుతున్నారు. మీ గుండె, మెదడు ఆరోగ్యానికి రోజూ 8-9 గంటలు నిరంతర నిద్ర అవసరం. స్లీప్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన కొత్త అధ్యయనం ప్రకారం.. చాలా మంది తమ రోజువారీ జీవనంలో పండ్లు తినరు. కానీ ఇది జీవనశైలి తప్పు. రోజుకు ఐదు కప్పుల పండ్లు తినడం మొదలుపెట్టడం శారీరక, మానసిక ఆరోగ్యానికి మంచిదని అధ్యయనంలో తేలింది. ప్రతి రోజు తినే ఆహారం, రాత్రినిద్ర నాణ్యత మధ్య ఉన్న సంబంధంపై ఈ అధ్యయనం జరిగింది. పండ్లు ఎక్కువగా తినడం వల్ల మంచి నిద్ర పడుతుందని ఈ అధ్యయనంలో ఫలితాలు వెల్లడించాయి. "24 గంటల్లోనే ఇంత పెద్ద మార్పు కనిపించడం ఆశ్చర్యకరం. ఆహారంలో మార్పులు నిద్రను మెరుగుపర్చే సహజ, సరళమైన మార్గం," అని అధ్యయన సహ రచయిత, నిద్ర నిపుణుడు డాక్టర్ ఎస్రా తసలి చెప్పారు.ఇఇఇ

అధ్యయనం ఎలా జరిగింది?

ఈ అధ్యయనంలో ఆరోగ్యవంతమైన యువకులు పాల్గొన్నారు. వారు తమ రోజువారీ ఆహారాన్ని ఒక యాప్‌లో నమోదు చేశారు. వారి నిద్ర విధానాలు, కదలికలను మానిటర్‌తో కొలిచారు. పరిశోధకులు "స్లీప్ ఫ్రాగ్మెంటేషన్" అనే అంశాన్ని పరిశీలించారు. అంటే రాత్రి ఎన్నిసార్లు మేల్కొంటారు లేదా గాఢ నిద్ర నుండి తేలికైన నిద్రకు మారతారనే విషయాన్ని గమనించారు.

ఫలితాల్లో వెల్లడైన విషయాలు..రోజు ఎక్కువ పండ్లు, కూరగాయలు తిన్నవారు రాత్రి మంచి నిద్రను పొందారు. పూర్తి ధాన్యాల వంటి ఆరోగ్యకరమైన కార్బ్స్ తిన్నవారు కూడా మెరుగైన నిద్రను అనుభవించారు. రోజుకు ఐదు కప్పుల పండ్లు, కూరగాయలు తిన్నవారిలో నిద్ర నాణ్యత 16 శాతం పెరిగింది. "16 శాతం అనేది గణనీయమైన మార్పు," అని డాక్టర్ తసలి అన్నారు.

పండ్లు, కూరగాయలు నిద్రకు ఎలా ఉపకరిస్తాయి?నిపుణుల ప్రకారం.. కాంప్లెక్స్ కార్బ్స్, పండ్లు, కూరగాయలు సరైన మోతాదులో తినడం వల్ల మంచి నిద్ర కలుగుతుంది. త్వదారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది. "ఈ చిన్న మార్పులు నిద్రపై ప్రభావం చూపుతాయి. ఇది ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. మంచి నిద్ర మీ చేతుల్లో ఉంది," అని అధ్యయన రచయిత మేరీ-పియర్ స్ట్-ఓంజ్ చెప్పారు.ఈ ఆహారాలలో విటమిన్లు, మెగ్నీషియం, మెలటోనిన్ అనే హార్మోన్ ఉంటాయి. మెలటోనిన్ మీ శరీర గడియారాన్ని (సర్కేడియన్ రిథమ్) నియంత్రిస్తుంది. నిద్రకు సిద్ధం చేస్తుంది.నిద్రలేమికి కారణాలు ఏమిటి?

నిద్రలేమి అంటే సరిగ్గా నిద్రపోలేకపోవడం. నిద్రపట్టడంలో లేదా నిద్ర కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కోవడం. కొందరికి ఇది చిన్న ఇబ్బంది, కానీ మరిక0దరికి పెద్ద సమస్య.దీనికి కారణాలు:

కుటుంబ చరిత్ర: నిద్ర సమస్యలు కుటుంబంలో ఉండొచ్చు.మెదడు క్రియ: నిద్రలేమి ఉన్నవారి మెదడు ఎక్కువ సక్రియంగా ఉండొచ్చు. వైద్య సమస్యలు: గాయాలు, దీర్ఘకాల వ్యాధులు (ఉదా., యాసిడ్ రిఫ్లక్స్) నిద్రను బాధిస్తాయి. మానసిక ఆరోగ్యం: ఆందోళన, డిప్రెషన్ నిద్రలేమికి కారణం. జీవన పరిస్థితులు: ఒత్తిడి, కష్టాలు నిద్రను ప్రభావితం చేస్తాయి. ఆరోగ్య అలవాట్లు: కెఫీన్, ఆలస్య నిద్ర అలవాట్లు సమస్యను పెంచుతాయి.

# కాలిఫోర్నియా బాదంతో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం



ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవం, శారీరక, మానసిక , ఆధ్యాత్మిక శ్రేయ-స్సును పెంపొందించడంలో యోగా యొక్క సమగ్ర ప్రయోజనాలను వేడుక జరుపుకుంటుంది. యోగా సాధన అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుండగా, సరైన ఫలితాల కోసం సమతుల్య ఆహారం తీసుకోవటం కూడా అంతే అవసరం. ఆరోగ్యకరమైన ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు వంటి వివిధ రకాల పోషకాలు ఉండాలి. బాదం అనుకూలమైన , పోషకమైన ఎంపికగా నిలుస్తుంది. మీరు దీర్ఘ ఆసనాలు వేస్తుంటే, తగినంత ప్రోటీన్ తీసుకోవడం అవసరం. ఇది యోగాసనాల తర్వాత కండరాల కోలుకోవడానికి మద్దతు ఇస్తుంది. గింజలలో రాజు అయిన బాదంలో 15 ముఖ్యమైన పోషకాలు వున్నాయి. డాక్టర్ మార్క్ కెర్న్ ఇటీవల ప్రచురించిన అధ్యయనం ప్రకారం, క్రమం తప్పకుండా బాదం తినడం, వ్యాయామం తర్వాత వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. డాక్టర్ ఆలివర్ విటార్డ్ చేసిన మరో అధ్యయనం బాదంను వ్యాయామం చేయడానికి ముందు ప్రభావవంతమైన చిరుతిండిగా వెల్లడించింది, ఇది కండరాల నొప్పిని తగ్గించడానికి , కండరాల పనితీరును మె-రుగుపరచడానికి సహాయపడుతుంది. బాదంను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల (చెడు) కొలెస్ట్రాల్‌ను తగ్గించడం, రక్తంలో చక్కెర నియంత్రణకు మద్దతు ఇవ్వడం, ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందడం మరియు ప్రభావవంతమైన బరువు నిర్వహణలో సహాయపడటం వంటి వివిధ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ, "యోగా , పనిపై దృష్టి కేంద్రీకరించడానికి సహాయపడటమే కాకుండా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా తెచ్చిపెట్టింది. నా యోగాభ్యాసాన్ని సంపూర్ణం చేసుకోవటానికి , నేను కాలానుగుణ పండ్లు, కూరగాయలు, పెరుగు మరియు బాదంపప్పులతో నిండిన సమతుల్య ఆహారాన్ని తీసుకుంటాను. ముఖ్యంగా బాదంపప్పులు ఎల్లప్పుడూ నాకు ఇష్టమైన చిరుతిండి. ప్రోటీన్ , కొన్ని ముఖ్యమైన పోషకాలతో నిండిన ఇవి నా మొత్తం ఆరోగ్యంకు మద్దతు ఇస్తాయి" అని అన్నారు. న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ, "ఉత్తమ ఫలితాల కోసం యోగా వంటి శారీరక శ్రమను సమతుల్య ఆహారంతో జత చేయాలని నేను ఎల్లప్పుడూ సిఫార్సు చేస్తుంటాను. ఇందులో బాదం మరియు ఇతర ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ చేర్చడం కూడా ఉంటుంది. వాటి ప్రోటీన్, డైటరీ ఫైబర్ , గుండెకు ఆరోగ్యకరమైన కొవ్వులతో, బాదం బరువు నిర్వహణ మరియు ఇతర పోషక అవసరాలకు మద్దతు ఇస్తుంది" అని అన్నారు.

మాక్స్ హెల్త్‌కేర్ - న్యూఢిల్లీలో డైటెటిక్స్ ప్రాంతీయ అధిపతి రితికా సమద్దర్ మాట్లాడుతూ "యోగా అనేది శారీరక , మానసిక శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే శక్తివంతమైన అభ్యాసం. ఆరోగ్యకరమైన, సమతుల్య జీవనశైలిని నిర్వహించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. యోగా యొక్క ప్రయోజనాలను మెరుగ్గా పొందటానికి పోషకమైన ఆహారంతో దానిని పూర్తి చేయాలని సిఫార్సు చేస్తున్నాను. మీ దినచర్యలో బాదం వంటి ఆహారాలను చేర్చుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బాదం ప్రోటీన్ యొక్క సహజ మూలం, ఇది శారీరక శ్రమ తర్వాత కండరాల కోలుకోవడానికి సహాయపడుతుంది.." అని అన్నారు. ఫిట్‌నెస్ మరియు సెలబ్రిటీ బోధకురాలు యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ "వ్యాయామాలు నన్ను శారీరకంగా ఆరోగ్యంగా ఉంచుతుండగా, యోగా నన్ను ప్రశాంతంగా మరియు కేంద్రీకృతంగా ఉంచడానికి సహాయపడుతుంది. సహజమైన, ఆరోగ్యకరమైన ఆహారాలు అధికంగా ఉండే ఆహారం అంటే బాదం వంటివి ఎక్కువగా తీసుకుంటాను. అవి ప్రోటీన్, ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండి ఉంటాయి, ఇవి నా రోజువారీ పోషకాహారానికి విలువైన జోడింపుగా ఉంటాయి.." అని అన్నారు. ప్రముఖ దక్షిణ భారత నటి శ్రియ శరణ్ మాట్లాడుతూ, "యోగా ఎప్పుడూ వ్యాయామం కంటే ఎక్కువే. ఇది నా శరీరం మరియు మనస్సు రెండింటితోనూ కనెక్ట్ అవ్వడానికి ఒక మార్గం. నా అభ్యాసానికి మద్దతుగా, నేను బాదం వంటి ఆహారాలపై దృష్టి పెడుతుంటాను. నేను సాధారణంగా యోగా తర్వాత బాదంను ఆస్వాదిస్తాను. ఇది నిజంగా తేడాను కలిగిస్తుంది" అని అన్నారు. ఆయుర్వేద నిపుణురాలు మధుమిత కృష్ణన్ మాట్లాడుతూ, "యోగా సాధన శరీరం , మనస్సును అనుసంధానించడం తో పాటుగా సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహిస్తుంది. బాదం వంటి పోషకమైన ఆహారాలతో కలిపినప్పుడు, ఇది మొత్తం ఆరోగ్యం పెంపొందించటానికి తోడ్పడుతుంది. రోజువారీ భోజనంలో ఇవి చేర్చడం సులభం" అని అన్నారు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, బుద్ధిపూర్వక కదలిక , శరీర పోషణ మధ్య సమతుల్యతను గౌరవించండి. సమర్థవంతమైన బరువు నిర్వహణకు మరియు సంపూర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి పోషకాలు అధికంగా ఉండే బాదంపప్పులను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోండి.

సూర్య
www.suryaa.com
22.6.2025





# ఆదివాసుల జానపదుల కళాఖండాలు

**ఈ అరుదైన కళాఖండాల ఆద్య కళ. మ్యూజియం ఏర్పాటును ఎందుకు అడ్డుకుంటున్నారు? భారతీయ సంస్కృతిలో చారిత్రక సాంస్కృతిక మూలాల ప్రాముఖ్యత ఎంతో ఉంది. ప్రజల సాంస్కృతిక అభిరుచులు వాటిని సృష్టించే విజ్ఞానం, సృజనాత్మకతకి అద్దంపట్టే ప్రజా సంస్కృతికి వ్యతిరేకులుగా ముద్ర పడదలుచుకున్నారా? ప్రపంచంలో ఏ దేశానికైనా తన సంస్కృతికి మూలాధారాలు ఉంటాయి. అవి మన వెన్నంటే వస్తాయి. ప్రజలను మేలుకొలిపే అస్తిత్వ చిహ్నాలుగా నిలుస్తాయి. కానీ ఈ వస్తువులు, పరికరాలు, పనిముట్లు, కళలు భారతదేశానికి సంకేతాలు. ఈ మూల సంపద ఒకే సమయంలో ఆత్మ, శ్వాస, దిక్సూచి కూడా. వేల సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతున్న భారతీయ సంస్కృతిలో మూలాలు అనేవి జ్ఞానానికి మూలస్తంభాలు మాత్రమే కాదు, జీవన విధానానికి పునాది కూడా. మనం భారతీయ సంస్కృతిలో మూలాల ప్రాముఖ్యతను వివిధ కోణాల నుంచి పరిశీలిద్దాం.**

**సాంస్కృతిక ఆవిష్కరణలకు మూలాల తోడు:**

భారతీయ కళలు, నాట్యం, సంగీతం, శిల్పకళ, వాస్తుశాస్త్రం, పరికరాలు పనిముట్లు వంటి అన్ని రంగాలలోని మూలాలను పరిశీలిస్తే అవి వేదాల, ఉపనిషత్తుల, పురాణాల వంటి ప్రాచీన పాఠ్యాల కన్నా ముందు నుంచే ఉండడం గమనించాలి. ఉదాహరణకు, భారతీయ నృత్య కళల గురించి రెండు వేల ఏళ్ళ కింది 'భరతనాట్య శాస్త్రం' గ్రంథంలో భరతముని వివరించి చెప్పాడు. నాట్యశాస్త్రానికి ఆధారంగా ఈ మ్యూజియంలో ఎన్నో సజీవ సంప్రదాయాలు ఉన్నాయి. నృత్యాలు, సంగీత వాద్యాలు, ప్రదర్శనలు ఇవన్నీ భవిష్యత్తరాలకి ఓ దిక్సూచి వంటివి. మూలాలను అవగాహన చేసుకున్నప్పుడే వాటి లోతును, విలువను గ్రహించగలం.

**ఆధ్యాత్మిక జీవితానికి ఆధారస్తంభాలు:**

భారతీయ ధర్మసిద్ధాంతం, సంస్కృత గ్రంథాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణం, మహాభారతం లాంటి గ్రంథాలు భారతీ- యుల ఆధ్యాత్మిక జీవనానికి మూలస్తంభాలుగా నిలిచాయి. "అహింసా పరమో ధర్మః", "వసుధైక కుటుంబం", "తత్త్వమసి", "అహం బ్రహ్మాస్మి" వంటి సూక్తులు హిందూ ధర్మం మాత్రమే కాక మానవతా విలువల్ని ప్రతిబింబించేవిగా ఉన్నాయి. ఇవి ప్రాచీన భావజాలాలు అయినప్పటికీ వాటిలో చెప్పిన విషయాలు, సృజనాత్మకత, కళాత్మకత నేటికీ ప్రాముఖ్యతను కోల్పోలేదు. అలాగే, పాళీ, ప్రాకృత భాషలు బౌద్ధ, జైన సాహిత్యానికి మూలాలు. ఈ భాషల్లో ఉన్న సాహిత్య ఖజానా మనకు తాత్వికత, తర్కశాస్త్రం, వైద్యం, న్యాయం, వైశేశికం,నైతికత మొదలైన అంశాల్లో వెలుగునిస్తుంది. మనం ఆధునిక వైద్యానికీ మూలంగా చూసే అనేక అంశాల్ని ఆద్య కళ మ్యూజియం సేకరణ లోని తాళపత్ర గ్రంథాలలో కనుగొనవచ్చు. నిజానికి మూలాలను మరిచిన సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ఒక జాతి తన మూలాలను విస్మరించినప్పుడు, అది సాంస్కృతికంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. పరదేశీ- యుల పాలనలో భారతీయ మూలాలను హేళన చేశారు. కానీ స్వాతంత్ర్యం తర్వాత తిరిగి అవి ప్రాధాన్యం పొందాయి. మాతృభాష, మాతృభూమి, మాతృసంస్కృతి ఈ మూడు మూలాలను గౌరవించడమే భారతీయ సంస్కృతి. నిజమైన మూల ఆరాధన. కాబట్టి ఆద్య కళ వస్తు సేకరణను నేటి యువతకు పరిచయం చేయాలి . గతం వర్తమానం వేరు వేరు కాదు. అదొక ప్రవాహం. అనేక నదుల సంఘం, సమన్వయ మార్గం. ప్రస్తుత కాలంలో యువత ఆధునికత వైపు పరుగులు పెడుతూ మూలాలను మరచిపోతున్నది. కానీ ఆధునికత అంటే మూలాలను తుడిచి వేసేయడం కాదు. అసలు భారతీయ తత్వమే "నవీనతలో పౌరాణికత, పౌరాణికతలో నవీనత" అనే సమన్వయాన్ని నేర్పుతుంది. "మూలాలను విస్మరించిన వృక్షం పతనమవుతుంది" అన్న చైనీస్ నానుడి మనకీ వర్తిస్తుంది.



"నాటి మూలాలే నేటికీ ఆదర్శాలు - ఆదివాసి, జానపద, ప్రాదేశిక సంస్కృతిని కాపాడ డానికి తిరుమలరావు గారి కి గుర్తింపు ఇవ్వాలి! వారు సేకరించిన ఆద్య కళ ఐదు మ్యూజియంలను ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రం అనేక గొప్ప వారసత్వ సంపదలను, ప్రజల జ్ఞాపకాలనే కాదు, వారి జీవన విధానాలనూ, సాంస్కృతిక వైవిధ్యాన్నీ తనలోని ఆదివాసి తెగల ద్వారా అక్కున చేర్చుకుంది. ఈ తెగల సంస్కృతి అనేది కేవలం ప్రాచీన జీవనశైలికే పరిమితం కాకుండా, ప్రకృతితో సమతుల్యత, సామాజిక సమానత్వం, సుస్థిర జీవన ధోరణులకు ప్రతీకగా నిలుస్తోంది. అయితే ఈ విలువలు నశించిపోతున్న వేళ, వాటిని నిలిపేందుకు పోరాటం చేసినవారిలో ప్రొఫెసర్ తిరుమలరావు కృషి ప్రశంసనీయం.

**ఆదివాసి జీవనరీతికి అర్థం:**

గిరిజనుల జీవితం ప్రకృతి కేంద్రితమైనది. అడవి, నదులు, పర్వతాలు - ఇవే వారి గృహాలు, దేవాలయాలు, జీవనాలయాలు. వారు పాటలు పాడతారు, నృత్యాలు చేస్తారు, నాట్యరూపకాల ద్వారా తాము తమ తాలూకు జ్ఞానాన్ని తరాల తరబడి కొనసాగించుకుంటారు. వారి భాష, వస్త్రధారణ, భౌగోళిక సంబంధం అన్నీ భిన్నమైనవే. అయితే ఆధునికత పేరిట ఆ జీవిత పద్ధతుల మీద అణిచివేతలు మొదలయ్యాయి. అటవీ హక్కులపై క్రమంగా, అభివృద్ధి పేరుతో వారి భూములని హరించటం, విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక హక్కుల నుంచి దూరంగా ఉంచటం లాంటి అన్యాయాలు జరిగాయి.

**తిరుమలరావు పాత్ర:** ఇలాంటి పరిస్థితుల్లో తిరుమలరావు తన జీవితాన్ని గిరిజనుల సాధికారత కోసం అంకితమిచ్చారు. ఆయన అనేక ఆదివాసి సమాజాలు ఎదుర్కొంటున్న సమస్యల చూసినవారు. సాంస్కృతిక పరిరక్షణకు తోడుగా, ఆయన విద్యాభివృద్ధి, హక్కులపై అవగాహన, భాషా పరిరక్షణ వంటి అంశాల్లో ఉద్యమాలు నిర్వహించారు. ఆయన గిరిజన భాషలపై పరిశోధనలు చేశారు, తండాలలో పాఠశాలలు ఏర్పరచేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక వన్య సంపద ఆధారిత స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ఆదివాసుల పండుగలు, దేవతలు, చరిత్రను డాక్యుమెంట్ చేసి భవిష్యత్ తరాల కోసం భద్రపరిచే కృషి చేశారు. తిరుమలరావు వ్యక్తిగతంగా ఏమి ఆశించకపోయినా, ఆయన సేవలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం అనేది ఆదివాసీ ప్రజల పట్ల

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
22.6.2025



గౌరవ సూచిక అవుతుంది. అలాంటి వ్యక్తుల సేవలను గుర్తించి వారిని పురస్కారాలతో సత్కరించడం వల్ల ఇతరులు కూడా ప్రేరణ పొందుతారు. ఈ రోజుల్లో కేవలం రాజకీయంగా లబ్ధి పొందేలా ఆదివాసీ హక్కులను ప్రస్తావించటం జరుగుతోంది. కానీ నిజంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించే నాయకత్వం అత్యంత అవసరం. తిరుమలరావు వంటి వ్యక్తుల జీవితాన్ని విద్యాసంస్థల్లో ఒక అధ్యయనంగా తీర్చిదిద్దితే మాత్రమే క్షేత్ర పర్యటనలతో, పరిశోధనలతో, అధ్యయనాలతో రాబోయే తరం ఇలాంటి వారసత్వాన్ని కాపాడుకో గలదు.

**మౌలికమైన ప్రశ్నలు:**

ఆదివాసుల భూములపై వారి హక్కులు ఎంతవరకు అమలవుతున్నాయి?వారి భాషల కు గుర్తింపు ఇస్తున్నామా. వారి దైవాలకథలు, వారి వీరగాథలు, గాన సంప్రదాయాలు, జ్ఞాన సంప్రదాయాలు ఎంతవరకు సంరక్షణ పొందుతున్నాయి? వారి జీవన విధానాన్ని ఆధునిక విధానాల్లో ఎలా మిళితం చేయవచ్చు? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే బాధ్యత తిరుమలరావు గారిలాంటి వారిదే కాదు - మనమంతా కలసి మెలసి చర్చించి తీసుకోవాల్సిన నిర్ణయాలు. పదిమంది పది సంస్థలు కలిసి సామాజిక బాధ్యతతో , సామూహిక కృషితో



నెరవేర్చవలసిన కార్యక్రమాలు. ప్రొఫెసర్ తిరుమలరావు గారి జీవితమే ఆదివాసి జీవన విధానానికి గుమ్మల కొలది అనుభవాల చరిత్ర. ఆయన కృషికి గుర్తింపిచ్చే విధంగా ప్రభుత్వం, సాహిత్య అకాడమీలు,

యూనివర్సిటీలు ఆయన సేవలను గుర్తించాలి. అవార్డుల కన్నా ఆయన అనుభవాలను రంగరించి అధ్యయన ప్రణాళికలు రూపొందించాలి.

"సంస్కృతి కాపాడుకోలేకపోతే సమాజం నశిస్తుంది - ఆదివాసుల పునాదుల చరిత్రకు ముంచి ఉన్న ప్రమాదం": ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు తమ తాత్కాలిక విజ్ఞానం, సంప్రదాయాలను విద్యా వ్యవస్థల ద్వారా, ప్రభుత్వ విధానాల ద్వారా, మ్యూజియంలు, నృత్య-కళా మండలులు, ఉత్సవాల రూపంలో సంరక్షిస్తున్నాయి. ఉదాహరణకు, ఆస్ట్రేలియాలోని అబోరిజినల్ జాతుల భాషలు, కళలు, నృత్యాలు ప్రభుత్వ స్థాయిలో ప్రోత్సాహం పొందుతున్నాయి. అమెరికాలో 'నేటివ్ అమెరికన్' తెగల చరిత్ర, వారి జీవన విధానాలు, ప్రత్యేక తరగతుల రూపంలో విద్యార్థులకు బోధిస్తున్నారు. కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాలు స్థానిక తెగల సంస్కృతిని రాజ్యాంగ హామీతోనే రక్షింపబడుతున్నాయి. అది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదు.

అయితే మన దేశంలో, ముఖ్యంగా ఆదివాసీల విషయంలో ప్రభుత్వాల, పౌర సమాజాల తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఈ నిర్లక్ష్యాన్ని ఆయన ప్రశ్నిస్తారు. ఈ నిర్లక్ష్యాన్ని కొనసాగించవద్దని ఆయన ఆశిస్తారు.

గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, కమ్యూనికేషన్, ప్రాథమిక వనరుల విషయంలో ప్రభుత్వాలు అ స ్ వ ం ం ధ ం గా వ్యవహరిస్తున్నాయనీ ఇక ముందు అలా జరగకూడదని నొక్కి చెబుతారు. గిరిజనుల భాషలు కనుమరుగైపోతున్నాయి. అందుకే గోండు ఆదివాసీల గుంజాల గోండి లిపిని ప్రపంచ ప్రఖ్యాతి గాంచేలా చేశారు.వారి నృత్యాలు, పాటలు, పోరాట గాథలు పుస్తకాల్లో నిలిపే ప్రయత్నాలు ప్రభుత్వ స్థాయిలో జరగడం లేదు. అందుకే ఆయన ఆదివాసీల వీరగాథలను సేకరించి సమ్మక్క సారమ్మ కథ లని సొంతంగా పుస్తకాలు వేశారు.అంతేకాదు, జలవనరుల పేరుతో, అటవీ చట్టాల పేరుతో ఆదివాసీల భూములు హరించడం జరుగుతోంది. ఇది వారి జీవనవిధానాన్ని ధ్వంసం చేస్తోంది.ఆదివాసుల సంస్కృతి అనేది ఒక పునాది గల చరిత్ర. అరణ్యాల మధ్య వన్యప్రకృతికి హాని చేయకుండా జీవించగలిగే జీవనశ్కెలి అది. ప్రకృతి ఆధారిత ఉత్పత్తులు, తులనాత్మకంగా లాభాపేక్షలేని వ్యవస్థలు, సామూహిక శ్రమ, పంచాయతీ పద్ధతులు - ఇవన్నీ సమాజానికి మార్గదర్శకాలుగా నిలవగలవు. వందల ఏళ్ల నాటి బంజారా, కోయ, గొండి, చెంచు, సవర, కొలాం, తోటి, లంబాడి వంటి తెగల జీవన విధానాలు ఇప్పటికీ ఆదర్శప్రాయంగా ఉ ంటాయి. సంప్రదాయాల పరంగా ఆదివాసుల వద్ద ఉ న్న సాంస్కృతిక సంపద అద్భుతమైనది. వారిది ఒక నిర్దిష్ట అసమానతలు లేని జీవన విధానం. అందుకే వారిది దానిపై ఆధారపడే జీవన శ్కెలి. వన్యజీవుల తోడ్పాటు, విత్తనాల పరిరక్షణ, వనవృద్ధి, జంతు ప్రేమ, సాంప్రదాయ వైద్యం- ఇవన్నీ ఆధునిక ప్రపంచానికి ఉ పయోగపడగలిగే అంశాలు. కానీ ఈ సంపదను గౌరవించే బదులు, వాటిని మూఢనమ్మకంగా చిత్రీకరించి అవహేళన చేయడం అందులోని మనుషుల అభివృద్ధిని అడ్డుకుంటోంది.

బహుజన చరిత్రలో ఆదివాసుల పాత్ర ఎంతో కీలకమైనది. చారిత్రకంగా చూస్తే, బ్రిటిష్ వలస పాలనను ఎదిరించిన తొలి పోరాటాలు ఆదివాసుల నుంచే వచ్చాయి - బిర్సా ముండా, తిల్కా మంజీ, అల్లూరి, రాంజీ గోండు, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు లాంటి నాయకులు వారి చరిత్ర ఒక ఉదాహరణ. కానీ మన చరిత్ర పాఠ్యపుస్తకాల్లో వీరి గాథలు లేకపోవడం వలసవాద తత్వానికి తలవంచిన మనువాదపు

ప్ర బ, ా వా న్న వెల్లడిస్తుంది. ఇప్పటికీ ఆదివాసులు మనుగడ కోసం పోరాడుతున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాల వరకు ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ గుత్తేదారులకు అనుకూలంగా మారిపోతున్నాయి. అడవులు, నదులు, పర్వతాలు - ఇవన్నీ అభివృద్ధి పేరుతో లబ్ధిదారులకు అప్పగించబడుతున్నాయి. ఇందులో గిరిజనులు బానిసలుగా మారిపోతున్నారు. ఇది వారి సంస్కృతిపైన ముసురుకుంటున్న ఆదివాసీ వ్యతిరేక మబ్బు'. దీనిని ఆపగలగాలి. ఆదివాసుల జీవనశ్కెలి వేరే, వారు ప్రకృతి ఆరాధకులు. భారతదేశం స్వతంత్రంగా ఉండాలంటే, ప్రకృతిని గౌరవించే జీవనవిధానం, స్థానికత ఆధారిత చరిత్ర, బహుజన సాంస్కృతిక దృక్పథం అవసరం. ఆదివాసుల సంస్కృతి - అత్యంత పాతది కాదు, కాలం చెల్లినది కాదు. అది ఒక బోధన శాస్త్రం, ఒక సమాజ నిర్మాణ పాఠశాల. ప్రపంచ దేశాలు తమ స్థానిక తెగల వారసత్వాన్ని పరిరక్షించుకుంటూ అభివృద్ధి చెందుతుంటే, మన దేశంలో మాత్రం అభివృద్ధి పేరుతో ఆ మూలాలను నాశనం చేస్తున్నాం. ఇది కేవలం గిరిజనుల సమస్య కాదు. అనేక జాతుల సమస్య. ఇప్పుడుమనం మారాలి. ఆదివాసుల సంస్కృతిని ఆదరించాలి, ఆడబిడ్డలా



కాపాడుకోవాలి. స్వతంత్ర చరిత్రకారుడు - జయదీర్ తిరుమలరావు కృషికి గుర్తింపునివ్వాలి. సముచితమైన వ్యాఖ్యానం చేయవలసింది. నాలుగు మంచి మాటలు పలకవలసిందే:

ఆధ్య కళ మ్యూజియంలో భద్రపరచబడిన చరిత్ర మనకు మార్గదర్శనంగా భావించవలసి ఉంటుంది. ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ పట్టణంలో జన్మించారు. అక్కడే ఉన్నత విద్య అభ్యసించారు. ఆయనకు, భారతీయ చరిత్ర, ఆదివాసి జీవన విధానాలు, ప్రజల మౌలిక జీవన తత్వాలపై ప్రత్యేక ఆసక్తి. గ్రామీణ జీవితం, పాత వస్తువుల పట్ల ఆయనకున్న మమకారం చిన్ననాటి నుంచే స్పష్టమైంది. జీవనోపాధి కోసం ఆయన ప్రొఫెసర్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగించినా, సంపదగా భావించినది మాత్రం నాటి వాడుకలో గల పరికరాలే, వస్తువులే. సంగీత వాద్యాలే.

**ఆయన సేకరించిన సంపద బహుముఖీనం:**

ఈ కళాఖండాల ద్వారా, సేకరించిన అనేక వస్తువుల సహకారంతో ఆధారాలతో భవిష్యత్తుని నిర్మించడం, ఇతర పరిశోధకులకు వాటిని అందించడం, ఆ రంగంలో విదేశాలతో పోటీగా పరిశోధన అధ్యయనాన్ని పెంచడం తన బాధ్యతగా భావిస్తున్నారు. ఈ వస్తువుల్లో కొన్ని భారతదేశ స్వాతంత్ర్యం ముందు నాటి నుండి వాడుకలో ఉన్నవిగా గుర్తించబడ్డాయి. ఆచార వ్యవహారాల్ని ప్రతిబింబించే వీటి ప్రత్యేకత మన ఊరి సంస్కృతి, మన చుట్టూ నివసించిన మానవ సంస్కృతి నాగరికత. సామాన్య ప్రజల అసామాన్య జీవనవిధానాన్ని తెలిసికొనాలనుకునే ప్రతీ కొత్త తరం విద్యార్థికి ఒక అమూల్య సంపద.

తన ఇల్లే ఒక మ్యూజియం. రెండు బెడ్ రూమ్ ల ఇంట్లో ఏర్పాటు చేసిన

**ప్రత్యేక మ్యూజియం:**

ఈ సంపదను భద్రపరచాలనే తపనతో, తిరుమలరావు తన ఇంటిని ఒక చిన్న మ్యూజియంలా మార్చారు. సొంత ఖర్చుతో, ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండానే, తలుపు తీసిన ప్రతీసారీ ఒక చరిత్రపు పుట తడుముకునేలా ఆయన ఆ ఇంటిని రూపొందించారు. చెత్తగా భావించిన పాత వస్తువుల్లో చరిత్రను చూసిన దృష్టి ఆయనది. ఆయన మ్యూజియంలో పాఠశాల విద్యార్థులు, పరిశోధకులు, చరిత్రాభిమానులు తరచూ వస్తూ ఉంటారు. ప్రతి వస్తువు వెనక కథను ఆయన స్వయంగా వివ రించి చెప్పేలా తీర్చిదిద్దారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
22.6.2025





మ్యూజియం కేవలం వస్తువుల ప్రదర్శన కాదు – అది మన మూలాల పట్ల కృతజ్ఞత వ్యక్తీకరణ. అవగాహన లేని కొందరు విద్యార్థులు, ఆదివాసీ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి ఆదివాసి సాంస్కృతిక వ్యతిరేకులతో కలసి ఆధ్య కళ కోసం రిపేరు చేస్తున్న భవనాలపై దాడులు చేయడం బాధాకరం. బహుజన చరిత్రను చెరిపేయాలన్న కుట్రలలో భాగంగా దీనిని చూడాలి. బహుజన చరిత్ర అనేది శ్రమజీవుల జీవన సౌందర్యానికి ప్రతిరూపం. ఇది సామాజిక న్యాయ పథానికి మార్గదర్శి. అయితే ఇటీవలి కాలంలో ఈ చరిత్రపై దాడులు జరుగుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఈ దాడులు కేవలం భౌతిక ఆస్తులపై మాత్రమే కాక, ప్రజల చైతన్యంపై, వారికొరకు న్యాయం కోసం పోరాడిన మహనీయుల మౌలిక గుర్తింపుపై జరుగుతున్న మానసిక దాడులుగా పరిగణించాలి.

**ఇటీవల మ్యూజియంపై దాడి – చరిత్రను చెరిపేయాలన్న కుట్రే:**

బహుజన చరిత్రను విశ్లేషించే వేదికగా ఏర్పాటవుతున్న మ్యూజియంపై జరిగిన దాడి అనేది యాదృచ్ఛికం కాదు. ఇది చరిత్రను చెరిపేయాలన్న శక్తుల కుట్రలో ఒక భాగం. ఇందులో ఉన్న పుస్తకాలు, అరుదైన ఫోటోలు, ఉద్యమ చరిత్రకు సంబంధించి కలిపిన డాక్యుమెంట్లు



**ఏళ్లుగా తన ఖర్చుతో చేస్తున్న ఈ యత్నం ఒక యజ్ఞం:**

ఇది ఒక రోజు పని కాదు, ఒక సంవత్సరం కృషి కాదు. 50 సం.లకు పైగా ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ఈ ప్రయత్నంలో నిబద్ధతతో ఉన్నారు. జీతం సొమ్ము పొదుపు చేసి, తిరిగి చరిత్రకే వెచ్చించిన ఆయన జీవితంలో మౌలిక అవసరాలకంటే మౌలిక చరిత్రే ముఖ్యం అయింది. ప్రజల సంస్కృతి ఆయనకు తరగని గని అయ్యింది.

గత ప్రభుత్వ పెద్దగా గుర్తింపు ఇవ్వకపోయినా, ప్రజల ఆదరణ ఆయనకు అండగా నిలిచింది. ఆయన సేకరణలపై డాక్యుమెంటరీలు వచ్చాయి, బహుమతులు లభించాయి, కానీ ఆయన కృషికి సరైన గౌరవం మాత్రం దొరక లేదనేది వాస్తవం. తిరుమలరావు గారి జీవితం మనకు ఒక అద్దం లాంటిది. ఆ అద్దంలో మనకి మనం చూసుకుంటే మనం ఎంత చిన్న వాళ్ళమో తెలిసిపోతుంది. ప్రజల పట్ల చెరగని గౌరవం, అభిమానం ఉంటే ఏమేం సాధించగలమో చూపించే ప్రేరణ ఆయన జీవితం. చరిత్ర పట్ల, సంస్కృతి పట్ల గౌరవం కలిగి ఉండే ప్రతీ వ్యక్తికి ఆయన ప్రేరణాత్మక జీవనగాథ. నిజంగా, ఆయన

కాపాడుకోవాలి.

ఆద్య కళ మ్యూజియం పై జరిగిన దాడి మౌలిక హక్కుల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రజల సాంస్కృతిక హక్కులపై, గుర్తింపుపై జరిగిన హేయమైన దాడి. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే హక్కు, తాను నమ్మిన భావజాలాన్ని ఆచరించుకునే స్వేచ్ఛ ఉంది. చరిత్రను గౌరవించడం, దానిని భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పం కూడా అదే స్వేచ్ఛలో భాగం. అయితే ఆ మ్యూజియంపై జరిగిన దాడి ద్వారా ఈ హక్కులన్నిటి పై దాడిగానే చెప్పుకోవాలి. ఇది ఒక దురదృష్టకర ఘట్టంగా మిగిలింది. ఆద్యకళ మ్యూజియంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండి%శీ%చాలి. ఇది కేవలం ఎవరైనా వ్యక్తిగత దాడి కాదు. ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల సంస్కృతిపై, చరిత్రపై, సృజనాత్మకతపై జరిగిన దాడి – ఇది న్యాయ, రాజ్యాంగ, చరిత్ర, సంస్కృతి రంగాలన్నింటిపై జరిగిన దాడి. అందుకే ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. అందుకే ఇటువంటి ప్రయత్నాలను అడ్డుకునేందుకు కుట్రలు, దాడులు చేస్తూ ప్రజల పాత్రని చెరిపేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చారిత్రికంగా ఎప్పటికీ బహుజనులే ఈ దేశాన్ని నిర్మించారు. కానీ ప్రజా వ్యతిరేకుల వ్యూహం వారి చరిత్రను




ఎప్పటికీ అంధకారంలో ఉంచేలా చేస్తుందనడానికి ఇలాంటి దాడులే చేస్తారని ఉదాహరణ గా చెప్పుకోవచ్చు.

**ఆద్య కళ మ్యూజియంకు గుర్తింపు ఇవ్వడం అవసరం:**

తిరుమలరావు గారు గత 5 దశాబ్దాలుగా శ్రమజీవుల చరిత్రను, బహుజన ఉద్యమాల పునాది వ్యక్తుల జీవితాలను డాక్యుమెంట్ చేస్తూ, వాటిని ప్రజల దృష్టికి తీసుకురావడంలో నిరంతర కృషి చేశారు. ఆయన చేసిన ఈ సేవకు గౌరవంగా, ప్రభుత్వమే ఆయన పేరిట మ్యూజియాన్ని నిర్మించి గుర్తింపు ఇవ్వడం అత్యవసరం. భవిష్యత్ తరాలకు చరిత్రను అందించాలంటే, బహుజన చరిత్రను సమగ్రంగా భవిష్యత్ తరాలకు అందించాలంటే వ్యక్తిగతంగా, స్వచ్ఛందంగా నడుస్తున్న ప్రదర్శనలు సరిపోవు. దీనికోసం హైదరాబాద్ నగరంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలి. ప్రతి ఏటా రెండు మూడు కోట్ల బడ్జెట్ మ్యూజియం భవనాలు శాశ్వత రాతిపదికన నిర్మాణం చేపట్టాలి. దీనిని తిరుమలరావు పేరిట స్థాపించి, ఆయనే సేకరించిన పత్రాలు, అనేక కళాఖండాలు, ప్రదర్శనలు ఆ మ్యూజియంలో ఉంచాలి. నిర్వహణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి.

తిరుమలరావు గారు నిస్వార్థంగా తాను సంపాదించిన మొత్తాన్ని ఈ చరిత్ర కోసం ఖర్చుచేస్తూ, గ్రామా గ్రామాన తిరుగుతూ సమాచారాన్ని సేకరించారు. అలాంటి కృషికి నిజమైన గౌరవం ప్రభుత్వ గుర్తింపు ద్వారా రావాలి. మ్యూజియం ద్వారా బహుజన యువతలో చైతన్యం పునఃస్థాపన అవుతుంది. వారిలో స్ఫూర్తి కలుగుతుంది. మన చరిత్రను మనమే వ్రాసుకునే వీలు కలుగుతుంది. వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి, ఎందుకంటే ఆయన నల్లమల అచ్చంపేట నుంచి వచ్చిన వ్యక్తిగా ఆదివాసుల జీవన పరిణామాలు తెలిసిన వ్యక్తిగా ఆదివాసుల కొరకై ముందుండే నాయకులు. ముఖ్యమంత్రి ప్రజల ఆకాంక్షల మేరకు సంస్కృతి పరిరక్షణ చేయాలి.

తెలంగాణకు ప్రజాస్వామ్య భావాలు కలిగిన నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. ఆయన నిజంగా ప్రజాపక్ష నేతగా నిలవాలంటే ఈ దాడిపై స్పందించాలి. తిరుమలరావు చేసిన కృషిని గుర్తించి మ్యూజియాన్ని నిర్మించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే చేపడుతుందని ప్రకటన చేయాలి. ఇది బహుజనుల మనోభావాలను గౌరవించే చర్య అవుతుంది.

చరిత్ర అనేది భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది. ఆ చరిత్రను చెరిపేయాలనే కుట్రలను అరికట్టాలంటే ప్రభుత్వమే ముందుకు రావాలి. తిరుమలరావు వంటి ప్రజా చరిత్రకారులకు గౌరవం ఇవ్వాలంటే మ్యూజియం నిర్మాణమే సరైన మార్గం. ఇది బహుజనుల గౌరవానికి, వారిపట్ల న్యాయానికి ప్రతీకగా నిలుస్తుంది.

**మన్నారం**

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
22.6.2025
ఆదివారం అనుబంధం

ధనుష్ , నాగార్జున , శేఖర్ కమ్ముల కాంబినేషన్లో 'కుబేర' రూపొందింది. క్రేజీ కాంబినేషన్ కావడంతో సినిమాపై మొదటి నుండి మంచి అంచనాలు ఏర్పడ్డాయి. మరి ఆ అంచనాలను సినిమా అందుకుందో లేదో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి–

కథ : నీరజ్(జిమ్ సరబ్) పెద్ద బిజినెస్మెన్. ఇండియాలోనే రిచెస్ట్ పర్సన్ అనిపించుకోవాలి. సెలబ్రిటీ స్టేటస్ తో పాటు రాజకీయ నాయకులను కూడా గ్రిప్లో పెట్టుకుని పవర్ఫుల్ పర్సన్ గా చలామణి అవ్వాలి అనేది ఇతని లక్ష్యం. కొన్నేళ్ళకు సరిపోయే ఆయిల్ అండ్ గ్యాస్ లభించింది అనే విషయం తెలుసుకుని.. ఆ ప్రాజెక్టుని లాక్కోవాలని రాజకీయ నాయకులతో పొత్తు పెట్టుకుంటాడు. అందుకు గాను ఆ రాజకీయనాయకులు లక్ష కోట్లు డిమాండ్ చేస్తారు. అందులో కొంత లిక్విడ్ క్యాష్ గా.. బ్లాక్ మనీగా ఇస్తారు. మిగిలిన యాభై వేల కోట్లను బినామీల పేరు మీదకి మార్చి వీళ్ళకి అందేలా చేద్దామని దీపక్(నాగార్జున) నీరజ్ కి సలహా ఇస్తాడు. అందుకోసం నలుగురు బిచ్చగాళ్ళని ఎంపిక చేసుకుంటారు. వాళ్ళకి ఆధార్ కార్డు, పాన్ కార్డు క్రియేట్ చేసి బ్యాంక్ అకౌంట్ క్రియేట్ చేసి.. వాళ్ళని బినామీలుగా పెట్టుకుని డబ్బుని ట్రాన్స్ఫర్ చేస్తుంటారు. ఒక్కొక్కరి అకౌంట్ నుండి డబ్బు ట్రాన్స్ఫర్ చేసిన వెంటనే ఆ బిచ్చగాళ్ళని చంపేయమని ఆర్డర్ వేస్తాడు నీరజ్. వీరిలో దేవా(ధనుష్) కుష్బూ(దివ్య దేకటే) కూడా ఉంటారు. కుష్బూ ప్రెగ్నెంట్. అయినప్పటికీ ఆమెను చంపేసే ముందు శారీరకంగా అనుభవించాలని అనుకుంటాడు రోబో(సౌరవ్ ఖురానా). కానీ అందుకు దేవా అడ్డుపడతాడు. దీంతో దేవాని చెంపేయాలని అనుకుంటాడు రోబో. కానీ ఇంతలో దేవా అకౌంట్ నుండి డబ్బు ట్రాన్స్ఫర్ అవ్వదు. తర్వాత ఏమైంది? దేవా.. నీరజ్ బారి నుండి తప్పుకున్నాడా? దీపక్ గతమేంటి? ఈ ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా. విశ్లేషణ :శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందే సినిమాలు ఫలితాలతో సంబంధం లేకుండా ఓ గౌరవాన్ని సంపాదించుకుంటాయి. ఎందుకంటే టిపికల్ స్టోరీ లైన్ ను తీసుకుని సెన్సిబిల్ గా డీల్ చేస్తూ ఉంటాడు. రియాలిటీకి అది దగ్గరగా ఉంటుంది. సంభాషణలు కూడా అంతా రిలేట్ చేసుకునే విధంగా ఉంటాయి. 'ఆనంద్' నుండి 'లవ్ స్టోరీ' వరకు అన్ని సినిమాలు అలానే ఉంటాయి. 'కుబేర' కూడా అలానే మొదలవుతుంది. ఫస్ట్ హాఫ్ బాగానే ఉంటుంది. ఒక్కో క్యారెక్టర్ పరిచయం, వరల్డ్ బిల్డింగ్ అనేది కరెక్ట్ మీటర్లోనే ఉంటుంది. కానీ సెకండాఫ్ తేడా కొట్టేసింది. ప్రీ ఇంటర్వెల్ బ్లాక్ నుండి ఇంటర్వెల్ వరకు ఏదైతే కథ నడిచిందో.. సెకండాఫ్ అంతా అదే కథ నడుస్తూ ఉంటుంది. మంచి సన్నివేశాలు ఉన్నా సింపుల్ గా చెప్పి ముగించాల్సి అంశాన్ని ఇంత సాగదీయాల్సిన అవసరం ఏముంది అనే ఫీలింగ్ కలుగుతుంది. దీంతో శేఖర్ కమ్ముల ట్రాక్ తప్పాడు అనే ఫీలింగ్ కూడా వస్తుంది.సినిమాలో స్టార్ క్యాస్టింగ్ ఉన్నా.. లొకేషన్స్ అన్నీ నేచురల్ గానే ఉన్నాయి. నిర్మాతలు కథకి ఎంత పెట్టాలో, ఎక్కడ పెట్టాలో అక్కడ బాగానే ఖర్చు చేశారు. నికేత్ బొమ్మిరెడ్డి సినిమాటోగ్రఫీ బాగుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతంలో పాటల కంటే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కీలక పాత్ర పోషించింది అని చెప్పాలి. రన్ టైం మాత్రం 3 గంటల పైనే ఉంది. ఎడిటర్ ఈజీగా ఓ 20 నిమిషాలు ట్రిమ్ చేసే అవకాశం ఉన్నా ఎందుకో ఆ పని చేయలేదు. నటీనటుల విషయానికి వస్తే.. ధనుష్ తప్ప ఇలాంటి పాత్ర చేసే గట్స్ తమిళ్



లో కూడా మరో హీరోకి లేవనే చెప్పాలి. అతని నటనకి మరో నేషనల్ అవార్డు అనేది చిన్న మాట. నాగార్జున కూడా తన బెస్ట్ ఇచ్చాడు. ఇలాంటి పాత్ర చేసే గట్స్ మన సీనియర్ హీరోల్లో నాగార్జునకి మాత్రమే ఉన్నాయి. రష్మిక పోర్షన్ కొంత ఫోర్స్డ్ గా అనిపించినా ఆమె బాగానే చేసింది. జిమ్ సరబ్ కూడా చాలా బాగా చేశాడు. మిగతా నటీనటులు ఓకే.ప్లస్ పాయింట్స్ :ధనుష్ నటన, నాగార్జున నటన, ఫస్ట్ హాఫ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మైనస్ పాయింట్స్ : నిడివి,సాగదీత,సెకండాఫ్,ఎమోషనల్ కనెక్టివిటీ మిస్ అవ్వడం మొత్తంగా 'కుబేర' ఇంట్రెస్టింగ్ గా మొదలైంది. ప్రీ ఇంటర్వెల్ బ్లాక్ వరకు అంతే ఇంట్రెస్టింగ్ గా సాగింది. తర్వాత వచ్చిన సీన్లే మళ్ళీ మళ్ళీ వస్తుండటంతో ఇరిటేట్ చేస్తుంది. చాలా ఓపికతోనే థియేటర్ కి వెళ్లి కూర్చోవాలి. సినిమాకు ప్రాణం పోసిన ధనుష్:రష్మిక విషయానికి వస్తే.. మరొకసారి తన టాలెంట్ ను ప్రూవ్ చేసిందని, పాత్రకు ప్రాణం పోసిందని, ఇందులో కీ రోల్ పోషించిందని, రష్మిక నటనపై కూడా అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ధనుష్ కి ఈ సినిమా ప్లస్ అవుతుందని కానీ నాగార్జునకే మైనస్ అని మరి కొంతమంది కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే నాగార్జునకు ఈ సినిమాలో అత్యంత బలంగా ఉండే పాత్ర దక్కిందని.. ఈ సినిమాలో ఆయన తన పాత్రతో అదరగొట్టేసారని కొంతమంది కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది మాత్రం ఆయనకు బలమైన పాత్ర దక్కింది కానీ ఆయనను చూపించిన తీరు నెగిటివ్ గా మారిందని ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. అదరగొట్టేసిన దేవిశ్రీప్రసాద్: ఇంకా దేవిశ్రీప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా అద్భుతంగా ఉందని, ప్రతి పాత్రకు ఆయన ప్రాణం పోశారని, బీజీఎం అదిరిపోయిందని చెబుతున్నారు. అయితే సినిమా అంతటా బ్లాక్ బస్టర్ అంటూ పోస్టు చేస్తున్నారు. అంతా బాగున్నప్పటికీ ఫస్ట్ హాఫ్ కాస్త ల్యాగ్ గా అనిపించింది అని చెబుతున్నారు. అంతేకాదు ప్రేక్షకులు ఈ సినిమాకు ఏకంగా 10కి 9.5 రేటింగ్ కూడా ఇస్తూ ఉండడం గమనార్హం మొత్తానికైతే కన్నీళ్లు తెప్పించే సీన్లు ఉన్నాయని, ధనుష్ అభిమానులు కచ్చితంగా ఎమోషనల్ అవుతారని , కుబేర సినిమాకి కచ్చితంగా నేషనల్ అవార్డు వస్తుందని, అందులో ధనుష్ పాత్రకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు గ్యారెంటీ అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు.




కొన్నేళ్ల క్రితం'మధురం' అనే షార్ట్ ఫిలింతో అందరి దృష్టిని ఆకర్షించాడు ఫణింద్ర నార్సెట్టి. కానీ తర్వాత 'మను' అనే సినిమా తీసి ఫ్లాప్ మూటగట్టుకున్నాడు. అయినప్పటికీ ఏళ్ళ తర్వాత 'మైత్రి మూవీ మేకర్స్' వంటి పెద్ద బ్యానర్ ను ఒప్పించి '8 వసంతాలు' అనే సినిమా చేశాడు. టీజర్, ట్రైలర్స్ తో ఆకట్టుకున్న ఈ సినిమా ప్రేక్షకులను ఎంత వరకు ఆకట్టుకుందో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :

కథ : 19 ఏళ్ళ వయసు కలిగిన శుద్ధి అయోధ్య(అనంతిక సునీల్ కుమార్) తన 8 ఏళ్ళ జీవితంలో.. అంటే 11 ఏళ్ళ నుండి 19 ఏళ్ళ వరకు.. ఆమె జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలని ఆధారం చేసుకుని తీసిన సినిమా ఇది. సింపుల్ గా ఆమె జీవితంలోని ఓ 8 ఏళ్ళ ప్రయాణం అని చెప్పొచ్చు. శుద్ధి తండ్రి చనిపోయిన దగ్గర నుండి కుటుంబం కోసం ఆమె పడ్డ స్ట్రగుల్.. తర్వాత ఆమె జీవితంలో వచ్చిన ప్రేమ అది మిగిల్చిన గాయాలు, జ్ఞాపకాలు..! చివరికి ఆమె లైఫ్ ఏమైంది.? ముగ్గురు హీరోల్లో.. చివరికి ఆమె ఎవరికి దగ్గరైంది? లేక ముగ్గురినీ దూరం చేసుకుందా? సింపుల్ గా ఈ ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమాగా చెప్పుకోవచ్చు.

విశ్లేషణ : ఫస్ట్ హాఫ్ సింపుల్ గా, హానెస్ట్ గా బాగానే ఉంటుంది. కొన్ని డైలాగ్స్ కట్టి పడేస్తాయి.. ఇంకొన్ని ఫోర్స్డ్ గా అనిపించినా.. కనెక్ట్ అయ్యే విధంగా కథనం సాగడం వల్ల ఫస్ట్ హాఫ్ పర్వాలేదు అనిపిస్తుంది. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ కూడా ప్లెజెంట్ గా అనిపిస్తుంది. అయితే సెకండాఫ్ కి వచ్చే సరికి కథనం మరింత స్లో అయ్యింది. ఇక్కడ డైలాగులు క్లాస్ పీకుతున్న ఫీలింగ్ కలిగిస్తాయి. మ్యూజిక్ మాత్రం బాగానే ఉంటుంది. సినిమాటోగ్రఫీ కూడా కథనానికి కరెక్ట్ గా సింక్ అవుతుంది. ప్రేమ కథలు స్లోగా ఉంటాయి. పైగా దర్శకుడు ఫణింద్ర నర్సెట్టి.. కవిత్వంతో నింపేశాడు. అతనితోనే బావుకత్వానికి కనెక్ట్ అయ్యే ప్రేక్షకులకి.. అంటే టార్గెటెడ్ ఆడియన్స్ కి ఇది క్లాసిక్ మూవీ అనిపిస్తుందేమో. కానీ మిగిలిన ప్రేక్షకులకి మాత్రం సహనం అవసరం. ఎంతో ఓపికతో కూర్చుని ప్రతి డైలాగ్ వింటే తప్ప.. కథకి, ఎమోషన్ కి కనెక్ట్ అవ్వలేరు. కొన్ని చోట్ల ఓ షార్ట్ ఫిలిం కథని రెండున్నర గంటలు సాగదీసిన ఫీలింగ్ కూడా కలుగుతుంది. ప్రీ రిలీజ్ ఈవెంట్లో దర్శకుడు కాశీ ఫైట్ గురించి ఓ రేంజ్లో ఎలివేట్ చేశాడు. కానీ వాస్తవానికి అది అంత ఎఫెక్టివ్ గా ఏమీ అనిపించదు. కానీ యాక్షన్ కొరియోగ్రాఫర్, అలాగే అనంతిక పడ్డ కష్టం అక్కడ ఇంకాస్త ఎక్కువగా కనిపించింది. స్క్రీన్ ప్లే పరంగా షార్ట్ ఫిలింని తలపించే ఈ సినిమా.. నిర్మాణ విలువల పరంగా మాత్రం మంచి మార్కులు వేయించుకుంటుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన సంగీతం సినిమాకి మేజర్ ప్లస్ పాయింట్స్. 2 పాటలు వినసొంపుగా ఉన్నాయి. నేపథ్య సంగీతం కూడా బాగానే ఉంటుంది. హేషమ్ బెస్ట్ మ్యూజిక్ ఇవ్వడంలో ఎప్పుడూ ఫెయిల్ అవ్వడు అని ఈ సినిమాతో మరోసారి ప్రూవ్ అయ్యింది. నటీనటుల విషయానికి వస్తే.. అనంతిక సనిల్ కుమార్ ఫుల్ మార్క్స్ కొట్టేస్తుంది. తన క్యూట్ ఎక్స్ప్రెషన్స్ తో పాటు యాక్షన్ సీక్వెన్స్ లో తన గ్రేస్ చూపించి సూపర్ అని విజిల్ వేయించుకుంటుంది. రవి దుగ్గిరాల, హను రెడ్డి, కన్న పసునూరి %% సెటిల్డ్ యాక్టింగ్ పేరుతో బ్లాంక్ ఎక్స్ప్రెషన్స్ వేసుకుని కనిపించారు. కానీ డైలాగులతో మేనేజ్ చేశారు. మిగతా నటీనటులు ఓకే. ప్లస్ పాయింట్స్ : ఫస్ట్ హాఫ్ మ్యూజిక్, డైలాగ్స్,హీరోయిన్ అనంతిక పెర్ఫార్మన్స్,మైనస్ పాయింట్స్ : స్లో నెరేషన్,సెకండాఫ్ క్లైమాక్స్ ,మొత్తంగా.. '8 వసంతాలు' ఇంట్రెస్టింగ్ గా మొదలైంది. కానీ విపరీతమైన సాగదీత, ఎక్కువ ప్రాసలతో నిండిన డైలాగుల వల్ల ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతూ ముగుస్తుంది. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో అనంతిక హీరోయిన్గా నటించిన చిత్రం '8 వసంతాలు'. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ క్రమంలో ఒక్క రోజు ముందే ఓవర్సీస్లో ప్రీమియర్లు వేశారు. ఫణీంద్ర మేకింగ్, టేకింగ్.. అనంతిక యాక్టింగ్ గురించి అయితే పాజిటివ్ కామెంట్లు కనిపిస్తున్నాయి. ఓవరాల్గా మూవీకి మాత్రం అంత గొప్ప టాక్ వచ్చినట్టుగా అయితే కనిపించడం లేదు. మాటలే ఈ మూవీకి ప్రధాన బలం అని అంటున్నారు. 8 వసంతాలు సినిమాను ఇప్పటికే ఇతర దేశాల్లో తెలుగు ఆడియెన్స్ వీక్షించారు. ఆమెరికా, ఆస్ట్రేలియా, యూరోప్ దేశాల్లో ఈ మూవీని ప్రీమియర్లుగా 18, 19వ తేదీన ప్రదర్శించారు. 8 వసంతాలు చూసిన ఆడియెన్స్ మాత్రం ఫిదా అవుతున్నారు. చాలా ఏళ్ల తరువాత ఓ గొప్ప ప్రేమ కథను చూసినట్టుగా అనిపిస్తోందని పొగిడేస్తున్నారు. ఫస్ట్ హాఫ్ అద్భుతంగా ఉందని పొగిడేస్తున్నారు. మాటలు మాత్రం గుండెల్ని తాకుతున్నాయని చెబుతున్నారు.ఇలాంటి జానర్ చిత్రాలంటే సహజంగానే స్లోగా ఉంటాయని, కానీ ఈ 8 వసంతాలు మరింత స్లోగా ఉందని, స్లో పేస్డ్ మూవీ చాలా ఇబ్బందిగా అనిపించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎమోషనల్ కనెక్టివిటీ కూడా మిస్ అవుతుందని అంటున్నారు. సెకండాఫ్ అంతగా ఆకట్టుకోకపోవచ్చని అంటున్నారు. 8 వసంతాలు చిత్రానికి మ్యూజిక్ ప్రధాన ఆకర్షణ అయ్యే అవకాశం ఉందని ఎక్కువ మంది అభిప్రాయ పడుతున్నారు.అర్థం కాని డైలాగ్స్, ఓవర్ ఎమోషన్స్గా అనిపించే సీన్లు, ఫోర్స్డ్గా చెప్పే మాటలు ఇలా ఫణీంద్ర చూపించే సీన్లు నచ్చవని, పైగా అమ్మాయిని అంత స్ట్రాంగ్గా, అబ్బాయిల్ని మరీ అంత వీక్గా చూపించే తీరు కూడా నచ్చలేదని, ఇవన్నీ నిబ్బాలకు మాత్రమే నచ్చుతుందని, తాను ఇక్కడేమీ స్ట్రాంగ్ గర్ల్స్ని ధూషించడం లేదని కూడా క్లారిటీ ఇచ్చాడు ఓ నెటిజన్.ఈ చిత్రానికి ఫణీంద్ర డైలాగ్స్, విజువల్స్, అనంతిక పర్ఫామెన్స్ మెయిన్ పిల్లర్స్ అవుతాయని అంటున్నారు. చాలా తరువాత ఓ క్లీన్ అండ్ హానెస్ట్ మూవీని చూసిన ఫీలింగ్ అయితే వస్తుందట. 8 వసంతాలు ఓ గ్రేట్ పోయేటిక్ లవ్ స్టోరీ అని చాలా మంది ప్రశంసలు కురిపిస్తున్నారు. మరి మన తెలుగు ఆడియెన్స్, బీ, సీ సెంటర్లలో 8 వసంతాలు చిత్రానికి ఎలాంటి టాక్ వస్తుందో.. ఈ మూవీని ఇక్కడ ఎలా ఆదరిస్తారో.. ఎలాంటి కమర్షియల్ విజయాన్ని అందిస్తారో చూడాలి. మైత్రి మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే.





సూర్య
www.suryaa.com
22.6.2025

## 22. 6.2025 నుంచి 28.6.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా, ఆరోగ్య విషయంలో అనుకూలంగా ఉంటుంది, విద్యార్థులకు పోటీ తత్వం పెరుగుతుంది, రుణములు చెల్లిస్తారు, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకోగలుగుతారు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం, బాతృ వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు. భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. జీవిత భాగస్వామి సహకరిస్తారు. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలలో, సంబంధమైన విషయాలలో ఆకస్మిక ఖర్చులు, ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. వాహనాల నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి ఫలితాల కొరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన మంచిది.

## వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో ఫలితములు గమనించగా సంతాన సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆర్థిక ఖర్చులు నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేస్తారు, సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామి తోను వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్న చిన్న విషయాలకి కలహములు, అపార్థములుఉన్న రిత్య జాగ్రత్తలు అవసరం. సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. వారం చివర్లో కోపాన్ని పౌరుషాన్ని నియంత్రించుకోవాలి. విద్యార్థులకు విద్యాసంబంధమైన విషయం మీద దృష్టి సారించాలి.

## మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం,మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. లాభ చంద్రసంచారము చే సంతానముతో అనుబంధము అనుకూలత, సృజనాత్మకత పెరుగుతుంది పెరుగుతుంది, ఎదురుచూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు. ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. వారం మధ్యలో అనవసర ఖర్చులు, వాగ్వాదములకు దూరంగా ఉండాలి. తోబుట్టువులతో ముఖ్యముగా అన్నదమ్ములతో సఖ్యత అవసరం.సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, షాపింగులు విందు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. మరిన్ని మంచి ఫలితములు కొరకు గణేష్ ఆరాధన, దేవాలయ సందర్శన మంచిది.

## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహ వాతావరణం కొంత అసౌకర్యంగా ఉంటుంది. తల్లి ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. రవి మిధున రాశిలోకి ప్రవేశించడంవ్యయ ప్రభావం కొంత ఖర్చులు, తదుపరి దైర్య సాహసాలు పెరుగుతాయి నిర్ణయం సామర్థ్యం పెరుగుతుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో వేగము, ఉత్సాహము. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. వారం మధ్యలో ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం మరియు బహుమానాల రూపంలో

## సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో మాటలు విషయంల కుటుంబ వ్యవహారాలలో, గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచితూచి వ్యవహరించాలి. ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారము మధ్యలో వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. బాధ్యతలు పెరుగుతాయి. అనవసర విమర్శలకు దూరంగా ఉండాలి. వారం చివరిలో సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. అలవాట్లకి కూడ దూరం మంచిది.

## కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ముఖ్యమైన విషయాలలో ఆలస్యాలు ఆటంకాలు, ఆరోగ్య విషయంలో శ్రద్ధ, ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా సామాన్య ఫలితాలు ఇస్తాయి. కుటుంబ వాతావరణంలో ఆనందాన్ని కలిగిస్తుంది. దూర ప్రదేశాల నుంచి సమాచారాలు కొంత ఆనందాన్ని ఇస్తాయి. పౌరుషం పెరుగుతుంది, కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. వారం మధ్యలో దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశా ములు. వారం చివరిలో ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. మరిన్ని మంచి ఫలితాల కొరకు లలితా దేవిని ప్రార్థించట మేలు.

## తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో చంద్రసంచారం, పరిశీలించగా అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యము తగిన శ్రద్ధ అయితే చంద్రుని ప్రభావం వల్ల సంఘంలో గుర్తింపు గౌరవం, చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి, విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, వారం మధ్యలో తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళనను, అశాంతిని కలిగిస్తాయి. నిరాసానిస్పృహాలను అధిగమించాలి, మానసిక ప్రశాంతతను పెంపొందించుకునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి. ఆధ్యాత్మిక పెరుగుతుంది, అశాంతిని అదిగమిస్తారు, దైవచింతన సంకల్పబలంతో అనుకున్నది సాధిస్తారు. మంచి ఫలితాలు కొరకు దుర్గా దేవి ఆరాధన మంచిది.

## వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఆశించిన పనులలో విజయం, ఆర్థిక లాభం, ఆగుతూ వస్తున్న అనేకమైన పనులు ముందుకు వెళతాయి. సంఘంలో గుర్తింపు గౌరవం, మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి, శత్రు రోగ రుణాల మీద విజయాన్ని సాధిస్తారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. మరిన్ని మంచి ఫలితములు కొరకు సూర్యనారాయణస్వామి ఆరాధన మంచిది.

## ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము

వారం ప్రారంభంలో వృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు. నూతన వృత్తులకు ప్రయత్నం చేసే వారికి మంచి అవకాశాలు. గౌరవం బాధ్యతలు పెరుగుతాయి. ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. ఆలోచనలు ఫలిస్తాయి, సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. రుణాలు చెల్లిస్తారు, ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది, శత్రువుల మీద విజయం సాధిస్తారు. కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు అనుకూలం, వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి.కంటి ఆరోగ్యం లో శ్రద్ధ తీసుకోవాలి, పయాణాలకు అవకాశం. వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది.ఫలితాలు కొరకు విష్ణు సహస్రనామ పారాయణ మంచిది.

## మకరరాశి

ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో చంద్రసంచారం, ఫలితా అంశాలు గమనించగా తండ్రి ఆరోగ్యశ్రద్ధ తీసుకుంటారు, పెద్దలతో ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. ప్రశాంతత తక్కువ, విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. జ్ఞాపక శక్తి తగ్గుతుంది, వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. మరిన్ని మంచి ఫలితాలు సత్యనారాయణ స్వామి ఆరాధన మంచిది.
వృత్తిపరమైన విషయాల అభివృద్ధి, మరిన్ని మంచి ఫలితాల కొరకు శివాలయ సందర్శన మంచిది.

## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా వ్యక్తిగత ఆరోగ్య విషయంలో, అధిక ఖర్చులు, ఆకస్మిక ప్రయాణాలు, వృత్తిపరమైన చికాకులు, వారసత్వ ఆస్తుల గురించి చర్చలు, ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. దగ్గర ప్రయాణాలకు అవకాశం, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం. ఆరోగ్య ఆహార శ్రద్ధ చాలా అవసరం.

## మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. జీవిత భాగస్వామితో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి, ఆర్థిక విషయాలలో ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవడంలో ఇబ్బందులు, అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలు చేస్తారు. వారాంతంలోకుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు.విందు వినోదాల్లో పాల్గొంటారు, మానసిక ప్రశాంతత, పూర్వ రుణములు చెల్లిస్తారు. లాభపరమైన ఆలోచనలు చేస్తారు. మంచి ఫలితాల కొరకు దత్తాత్రేయుని ఆరాధన మంచిది

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



సూర్య
www.suryaa.com
22.6.2025



